సంపుటం 12 సంచిక 33

రిజిష్టర్ నం H 46 స్థాపితం 1925

గోలకొండ పత్రిక

4—2—1959 హైదరాబాద్ బుధవారం

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

100675

కార్పొరేషన్ పనివారికి నగర భత్యం

హైదరాబాద్ ఫిబ్రవరి 3 కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాకీ పనివారి సమావేశంలో ప్రసంగిస్తూ వారికి నగర భత్యాన్ని మంజూరు చేసినట్లు వెల్లడించారు వాటర్‌మన్ అభ్యర్థనకూడ పరిశీలించబడుతున్నదనీ, త్వరలోనే నిర్ణయం ప్రకటించబడుతుందనీ మంత్రి హామీ యిచ్చారు శ్రీ జి అర్జునకుమార్, షరీఫ్ ల నాయకత్వంలో మంత్రి యింటికి పనివారు ఊరేగింపులో వెళ్ళినప్పుడు మంత్రి ఆ విధంగా చెప్పినట్లు కార్మికసంఘ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రతిపక్ష నాయకత్వానికి రాజీనామా

హైద్రాబాద్ ఫిబ్రవరి 3 శాసనసభ కమిటీలో ప్రతిపక్షం తరపున సభ్యుడుగా నియమించబడిన రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కమిటీ నివేదికకు ఎట్టి అభ్యంతరం తెలపక సంతకం చేసినందుకు కమ్యూనిస్టు పార్టీలో వలువురు ఆయనను విమర్శించగా ప్రతిపక్ష నాయకత్వానికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది ఇప్పుడు ఉప నాయకులుగా ఉన్న శ్రీ రావినారాయణరెడ్డి ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరిస్తారట (ఆయన పే కమిటీ సిఫార్సుల్ని విమర్శించిన వివరాలు శివ పేజీలో) శ్రీ సుందరయ్య ప్రస్తుతం మాస్కోలో ఉన్నారు.

శ్రేయోరాజ్యాన్ని స్థాపించాలనే మన స్వప్నం సఫలమౌతున్నది

రూర్కెలా ఉక్కు కర్మాగారం దానికి తొలిమెట్టని డా॥ ప్రసాద్

ప్రభుత్వరంగంలో నిర్మించిన తొలి ఉక్కుబట్టీకి రాష్ట్రపతి ప్రారంభోత్సవం

రూర్కెలా, ఫిబ్రవరి 3

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ రూర్కెలా ఉక్కు కర్మాగారానికి చెందిన మూడు ఉక్కుబట్టీ (బ్లాస్టుఫర్నెస్) లలో మొదటిదానికి లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవంచేశారు

రాష్ట్రపతి ఒకఆక్సిజన్ సిలెండర్ వాల్వు త్రిప్పగానే కరగిన లోహం ప్రవాహంగావచ్చింది ప్రభుత్వ రంగములో ఇనుము తయారవడం యిదే ప్రథమం

ఈ కర్మాగారములో పనిచేస్తున్న భారతీయ, మరియు జర్మనీ నిపుణులు నేటి ప్రారంభోత్సవ సభలో పాల్గొన్నారు

రూర్కెలా ప్రాంతంలో యీవిధముగా పరిశ్రమలు అభివృద్ధి చెందితే రాకుండ్ డాం నీరు అన్ని విధాలా ఉపయోగపడటంతో యీ ప్రాంత ప్రజలు బాగా అభివృద్ధిచెందగలరని డా॥ రాజేంద్రప్రసాద్ తన ప్రసంగములో అన్నారు

రూర్కెలా ఉక్కు బట్టీ జాతీయ ఫ్యాక్టరీ అనడంలో సందేహంలేదనీ దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందనీ రాష్ట్రపతి అన్నారు దీని ఫలితాన్ని ప్రత్యేకంగా పొందే ఒరిస్సా ప్రజలు అభినందనీయులు

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ సుహృద్భావం అక్కడనుండి వచ్చిపనిచేసిన వారి సాంకేతిక పరిజ్ఞానం మీఅందరి సహకారం రూర్కెలాబట్టీఅవతరణకు కారణం' అని ఆయనన్నారు

రూర్కెలా ఖిలాయ్ తదితర ప్రాజెక్టులు మన ఆశయానికు చిహ్నాలు మనం సాధించాలనుకొన్న దాన్ని క్రమేణా పొందుతున్నామనడానికి అవి నిదర్శనం ప్రతివ్యక్తికీ నివాస యోగ్యమైన గృహం, తగినంత బట్ట తిన్నంత తిండి ఉండే శ్రేయోరాజ్యాన్ని నిర్మించాలని మనం కృతనిశ్చయులమైనాం ఇట్టి పెద్దపరిశ్రమల్ని నెలకొల్పడం అనివార్యమన్ని అమలుజరిపే ప్రస్థానంలో ఒకదశ, శ్రేయోరాజ్య స్థాపన స్వప్నాన్ని యీఫ్యాక్టరీలు సఫలీకృతం గావిస్తాయి

170కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన రూర్కెలా కర్మాగారం జర్మనీ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పర్యాటక చేయబడింది ద్వితీయ ప్రణాళికా కాలంలో మన దేశంలో నెలకొల్పబడుతున్న మూడు పెద్ద ఉక్కు ఫ్యాక్టరీలలో యిదిఒకటి ఇందు ప్రతిఫ్యాక్టరీ 10 లక్షలటన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది

ఒరిస్సాలో కలకత్తాకు 257 మైళ్ళ దూరంలో హౌరా-బొంబాయిలైనులో యీ కర్మాగారం ఉన్నది ఇది పూర్తి అయినతరువాత ఏటా 10 నుండి 18 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది అవి 20 వేల టన్నుల ప్లేట్ షీట్లుగా పోతపోయబడుతాయి చివరకు 20 లక్షల టన్నులవరకూ ఉత్పత్తిని పెంచడానికి వీలుగా ఫ్యాక్టరీ నెలకొల్పబడింది ఈ కర్మాగారానికి శాశ్వతమైన ముడిఇనుము బొగ్గు, సున్నపురాయి మున్నగు ముడిసరుకులు 15 నుండి 45 కు లోపుగా నే ఉన్న గనులనుండి లభిస్తాయి-

ఈబట్టీలోనికి 1 700 టన్నుల ముడి యినుము, 1000 టన్నుల కోక్, 500 టన్నుల సున్నపురాయి రోజూ అవసరం రూర్కెలా ఖిలాయ్‌లలోనికోక్ ఓవెన్లు రోజూ 1 600 టన్నుల కోక్‌ను 1000 టన్నుల కోక్‌గా మార్చగలవు

మరోబట్టీకి ప్రారంభోత్సవం

రేపు బుధవారం రాష్ట్రపతిరోజుకు 1 185 టన్నుల పిగ్ ఐరన్‌ను ఉపయోగించే మరో బట్టీకి ఖిలాయ్ కర్మాగారంవద్ద ప్రారంభోత్సవం చేస్తారు ఇది నాగపూర్‌కు ఈశాన్యంగా 156 మైళ్ళ దూరంలో ఉంది సోవియట్ యూనియన్ ఆర్థిక సాంకేతిక సహకారంతో నెలకొల్పబడింది

ఈరెండు ఫ్యాక్టరీలు బెంగాల్ బీహార్ ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలోని ముడియినుము ఎక్కువగా లభించే ప్రాంతానికి చేరిఉన్నవి

ఈ ఉక్కుబట్టీలు నేడు పని ప్రారంభించడంతో ఈసంవత్సరం మధ్యలోనే కూడ్ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుంది దేశ పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన స్వచ్ఛమైన ఉక్కుఉత్పత్తి యీ సంవత్సరాంతంలో ప్రారంభమౌతుంది

రాజేంద్రప్రసాద్ ప్రసంగం

నేడు రూర్కెలా ఉక్కు బట్టీకి ప్రారంభోత్సవంచేస్తూ డా॥ రాజేంద్రప్రసాద్ యింకా యిలాఅన్నారు మన స్వప్నాన్ని యథార్థం చేయడానికి కారకులైన వేలాది కార్మికులు సాంకేతిక నిపుణులు నామందు కనిపిస్తున్నారు వారందరికీ నాకుభారతీయులందరికీ నేను మూడేండ్ల పాటు శ్రమ పడిన శ్రమ ఫలించినందుకు సంతోషిస్తున్నాను

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం సాంకేతిక నిపుణులనవల ఒరిస్సా ప్రభుత్వం భారత రైల్వేలు తదితర సంస్థలనవల యీపని పూర్తయింది వారందరినీ అభినందిస్తున్నాను.

అన్నిరంగాలలోఉత్పత్తిఅగినంతగా పెరిగి ప్రజాజీవనం అభివృద్ధి అయేటటు దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం ఈ ఆశయ సాధనకు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల్ని అమలు జరుపుతున్నది- వీటికి ప్రజాసహకారం అత్యవసరం అనుకొన్న పని జరిగేటట్లు చూడటం అందరి కర్తవ్యం

దుకు వారంతా గర్వపడాలి

ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి యింకా కొంత సమయం పడుతుంది అయితే ముఖ్యమైన పని అంతాఅయిపోయింది

భారతదేశాభివృద్ధికార్యక్రమంలో యిది చాలా ముఖ్యమైన మట్టం ఇది దేశభక్తులందరికీఅమూల్యమైనబహుమతి

కేంద్ర ప్రభుత్వ కమ్యూనిటీ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్ కె డే పటంచెరువు శిబిరానికి వోజరవుతున్న పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో ఫిబ్రవరి 1వ తేదిన శ్రమదానం చేస్తున్నప్పటి ఫొటో

గ్రామాలలో ఉత్పత్తి పనులకు విద్యుచ్ఛక్తి

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువగా సరఫరా చేయబడుతుందని శ్రీ ఎస్.కె. డే వివరణ

హైదరాబాద్, ఫిబ్ర 3

పటంచెరువు పరిశీలక శిబిరంలో పాల్గొంటున్న పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ కమ్యూనిటీ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్-కె డే తృతీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామానికి ఉత్పత్తి పనులకై విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఎక్కువ అవకాశాలు కల్పించబడుతాయన్నారు

7 రోజుల శిబిరంలో ఐదో రోజున జరిగిన చర్చను సమీక్షిస్తూ ప్రస్తుతం విద్యుచ్ఛక్తిలో పెద్దకోటాను పెద్దనగరాలు, పరిశ్రమలూ పొందుతున్నవన్నారు గ్రామరోడ్డు రవాణాల్ని అభివృద్ధి పరచడానికి ఒక విస్తృత పథకాన్ని రవాణాల శాఖ రూపొందిస్తున్నదని ఆయన వెల్లడించారు

గ్రామాలకు మంచిరోడ్లను వేయడానికి చాల ఎక్కువమొత్తం ఖర్చు చేయబడుతున్నది- అందువలన 20లేక 30 ఏండ్లలో అమలు జరపగల ఒక దీర్ఘకాల ప్రణాళికను రూపొందించడం అవసరం-

బ్లాకు, జిల్లా, రాష్ట్రస్థాయిలలో కమ్యూనిటీ అభివృద్ధిపనితో సంబంధంగల అనధికారులకు శిక్షణ శిబిరాలను నిర్వహించాలనే ప్రతిపాదన ఉన్నట్లాయన వెల్లడించారు- మొత్తం బ్లాక్ ఖర్చులో ఉద్యోగుల జీతాలభాగం ఖర్చుచేయబడుతుందనే అభిప్రాయాన్ని ఆయన- అంగీకరించారు- అభివృద్ధి కార్యక్రమం అమలులో వ్యవసాయకృషిని అనధికారసంస్థలకు తరలించడం యీఖర్చును తగ్గించడానికి ఒక మార్గమని ఆయనన్నారు-

శ్రమదానం

శ్రీ ఎస్-కె-డే రాష్ట్ర ప్లానింగ్ మంత్రి వి-బసవరాజు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు, ఛీఫ్ సెక్రటరీ పాయ్ తదితర అధికార అనధికార ప్రముఖులు నేడు గంటసేపు శ్రమదానంచేశారు వారు బహిరంగ స్టేజి నిర్మాణం మొక్కలునాటడానికి గోతులుతవ్వడం మున్నగు పనులుచేశారు-

బి డి ఓ లు పెత్తనం చెలాయించరాదు

శ్రీ ఎస్ కె డే మందలింపు

శ్రీ ఎస్ కె డే శిబిరంలోపాల్గొంటున్న యితరులు నిన్న సాయంత్రం రాజేంద్రనగరంలోని శిక్షణ కేంద్రాలను పోలార్‌జంగ్ మ్యూజియము గోల్కొండ కోటలను సందర్శించారు

శ్రీ డే శిక్షణ కేంద్రంలో ప్రసంగిస్తూ బి- డి- ఓ లు పెత్తనం చెలాయించరాదనీ తమ జట్టుకు కెప్టెన్‌గా పనిచేయాలనీ ఉద్బోధించారు- జిల్లా పంచాయతీ ఆఫీసర్ల శిక్షణశిబిరంకూడ త్వరలో యిక్కడ ప్రారంభమౌతుందని ఆయనన్నారు-

ఎం- పి- లు ఎం- ఎల్ ఏ- ల తరపున శ్రీ ఎం- డి- మా థూర్ ఎం- పి- ప్రసంగిస్తూ సామాన్య మానవుని విస్మరించరాదనిసలహాయిచ్చారు

ప్రజలకు ఉన్నత జీవనస్థాయిని కల్గించే భారం

పంచవర్ష ప్రణాళికలపైనే ఉన్నదని కుమారిపద్మజా వివరణ

కలకత్తా ఫిబ్ర 3

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు నేడు ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలకు ఉన్నత జీవనస్థాయిని కల్గించేభారం పంచవర్ష ప్రణాళికలపైనే ఉన్నదనీ వాటిని జయప్రదంగా అమలుజరపడం అత్యవసరమనీ అన్నారు

వేదికపై పారంభమైన ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ వివిధ దేశాలలో నియంతృత్వాన్ని ప్రస్తావించి మనం యీ దేశంలో ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షించడానికికృతనిశ్చయులమైనామని ఆమె అన్నారు మనము యిప్పుడు దారిద్ర్యం, అజ్ఞానం వ్యాధులతో సమరాన్ని సాగిస్తున్నామన్నారు

నాగపూర్ నుండి లోక సభకు కాంగ్రెసు అభ్యర్థి డా॥ అనే ఎన్నిక

బొంబాయి ఫిబ్రవరి 3

డా॥ ఎం ఎస్ అనే (కాం) నాగపూర్ - ఉమరేర్ పార్లమెంటరీ నియోజకవర్గము నుండి నేడు లోకసభకు ఎన్నుకోబడినారు,

తనతో పోటీచేసిన సంయుక్త మహారాష్ట్ర సమితి బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ బి డి భోజాగాడెకంటె ఆయనకు 58 వేల ఓట్లు అధికంగా వచ్చినవి డా॥ అనెవయస్సు 80 సంవత్సరాలు

డా॥ అనేకు 1 27,025 ఓట్లు శ్రీ భోజాగాడెకు 68 957ఓట్లు స్వతంత్ర అభ్యర్థి హెచ్ డి ఎంగోకి 11,448 ఓట్లు వచ్చినవి

ఈస్థానం నుండి లోగడ ఎన్నికైన శ్రీమతి అనసూయాబాయి కాకె [కాంగ్రెసు] మృతివలన యీ ఉప ఎన్నిక అవసరమైనది

బస్సుబోల్తాపడ ఇద్దరి మృతి

బేగుసరాయ్, ఫిబ్రవరి 8

ధాన్‌బాలివద్ద తిర్హుట్ రోడ్డుపై మాంఘీర్ ఘాట్ నుండి వస్తున్న ప్రయాణీకుల బస్సు బోల్తాపడినందున ఇద్దరు చనిపోయారు, 25 మంది ప్రయాణీకులకు గాయాలు తగిలాయి

పాకిస్తాన్ నుండి రు 2 కోట్ల విలువైన బట్టల ఎగుమతి

కరాచీ ఫిబ్ర 8

ఈ సంవత్సరం జనవరి 31 కి అంతమైన పక్షంలో రు- 2 కోట్లు విలువైన బట్టల్ని పాకిస్థాన్ ఉత్పత్తిదార్లుఎగుమతి చేసినట్లు ప్రకటించబడింది

గవర్నర్ సచార్ పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 8

గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్, శ్రీమతి లలితా సచార్ నేడు బయల్దేరి బెల్లూరు చిత్తూరు అనంతపురం జిల్లాల పర్యటనకు వెళ్ళారు వారు ఫిబ్రవరి 15వ తేదిన నగరానికి తిరిగి వస్తారు

ఉద్యోగుల ప్రతినిధులకు ఇంటర్వ్యూ నిరాకరణ

ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని నల్లగొండ "డి-డే" లో జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుని విమర్శ

నల్గొండ, ఫిబ్రవరి 3

ఫిబ్రవరి 1వ దీఖాదిన సందర్భంలో నల్గొండలో 1500మంది యస్ జి ఓ లు వాగ్దాన తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ బహుళార్థ పాఠశాలనుండిగాంధిపార్కువరకు ఊరేగింపును ఉపాధ్యాయ సంఘాధ్యక్షులైన శ్రీ కె నాగేంద్రరావు అధ్యక్షతను బహిరంగసభ జరిపిరి శ్రీ పి లక్ష్మారెడ్డి తమ ప్రసంగములో పేకమిటీ సిఫారసులలో పరస్పర వైరుధ్యములు తెలంగాణాస్కేళ్ళకు నిర్దాక్షిణ్యంగా కోత విషయం ప్రస్తావిస్తూ ఉపాధ్యాయులలో 60%చప్పాసి స్థాయికి క్రొత్తస్కేళ్ళ వలన తీసుకొని రాబడ్డారని వ్యాఖ్యానించిరి యస్ జి ఓ సంఘాధ్యక్షుడు శ్రీ టి యల్ నరసింహారావు ప్రభుత్వము క్రియాశక్తముగ మధ్యతరగతి వర్గమువారికి యే మేలును కలిగింపలేకపోయినదనికి 4వ తరగతి ఉద్యోగ సంఘపు అధ్యక్షులు శ్రీయం వెంకట నరసయ్య పూర్వపు ఆఫీసు గంటలు అట్లేఉంచాలని కోరిరి

నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీకె పెదవెంకట్రామారావు తమ ఉపన్యాసములో నేటి శిక్షణాలనంటుకొనుచున్న ధరల దృష్ట్యా పేకమిటీ, ఉద్యోగుల కెట్టి సహాయమును కలిగింపలేక పోయినదని విమర్శించిరి ఉద్యోగుల కనీసపు డిమాండ్ల విషయంలోగాని తెలంగాణా ఉద్యోగుల రక్షణల విషయములోగాని ప్రభుత్వంలోని ఉన్నత స్థానమునన్నున్న పాలకులు సుహృద్భావము చూపకపోవుటపట్ల, ఉద్యోగ సంఘ ప్రతినిధులకు ఇంటర్వ్యూకూడ యివ్వకపోవుటపట్ల తమ తీవ్ర అసమ్మతిని ప్రకటించుచూ యిట్టిచర్యలు ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి భిన్నముగ ఉన్నవని హెచ్చరించారు నేటి ప్రభుత్వం ఉపాధ్యాయునికివ్వదగు స్థానమును గుర్తింపకపోవుటపట్ల విచారమును తెలిపారు

నల్గొండజిల్లా పంచాయత్ అధ్యక్షుల సంఘాధ్యక్షులు శ్రీ సి గోపాల రెడ్డి తమ ఉపన్యాసమందు ఉద్యోగుల కనీసపు కోర్కెలను సమర్థించుచూ, ఉపాధ్యాయులు నిరుత్సాహ పడవలదని, సంఘము, వారిసేవ భారములను గుర్తించి, తగుమేలు చేయగలదని హామీయిచ్చారు

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తంతిపర్తి పాలా ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు, శ్రీ కె చిన్నవెంకట రామారావు ఉద్యోగుల ఐక్యతను ప్రశంసించుచూ ప్రభుత్వము సెంట్రల్ పేకమిషన్‌వలె సత్వర శాస్త్రీయ ఆర్థిక సహాయము ఉద్యోగులకు ప్రకటింపవలెనని కోరారు

జిల్లాకాంగ్రెస్ కమిటి కార్యదర్శి శ్రీ సి హెచ్ శంకరయ్య అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు తమ కర్తవ్యమును సరిగ నిర్వహించనందుకు ఆక్షేపణ తెలిపారు

శ్రీ నాగేంద్రరావు కొత్త పేస్కేళ్ళను నిరాకరిస్తూ తీర్మానం ప్రతిపాదించారు సంయుక్త చర్యా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ పి జోసెఫ్ విజయారావు కృతజ్ఞతా వందనం సమర్పించారు

గద్వాలలో డి-డే

[మా వి]

గద్వాల ఫిబ్రవరి 8

ఈనెల 1వ తేదీ సాయంత్రంగద్వాలలో ప్రభుత్వ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులూ, యస్ జి ఓ సంఘం వారు, వాగ్దానతరగతి ఉద్యోగులూ కలిసి సమష్టిగా, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంవారి ఆదేశానుసారం దీఖాదినమును శ్రమబద్ధంగా ప్రశాంతంగా జరిపినారు సాయంత్రం వాళ్ళు గంటలనుండి గద్వాల వీధులలో నిశ్శబ్దపు వూరేగింపు జరిపినారు హైస్కూలు భవనంలో సాయంత్రం 5-30 గంటలకుజరిగిన సమావేశమునకుహైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ యం యన్ రంగాచార్యులు అధ్యక్షతవహించారు స్థానిక శాసనసభ్యులు శ్రీ డి కె సత్యారెడ్డి మున్సిపల్ చైర్ మన్, శ్రీ పి బి నాయుడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గట్టు వర్సింహయ్య శ్రీ కె రాజేంద్రుడు ప్లీడరు ఆహ్వానింపబడినారు

శ్రీ పి బి నాయుడు శ్రీ కె రాజేంద్రుడు శ్రీ గాలయ్య టీచరు, శ్రీ రామారావు మాష్టరు, శ్రీలక్ష్మణాచార్యులు తెనుగువండితులు శ్రీమతి సత్యమ్మ జాలిశాపాఠశాల ప్రధానోపాధ్యాయని పేకమిటీవారి నిర్ణయాల గురించి తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడినారు శాసనసభ్యులు శ్రీ సత్యారెడ్డి మాట్లాడుతూ గతసంవత్సరం బడ్జెట్ సమావేశమవుడు స్వతంత్రసభ్యులు శాసనసభలో 1000/-కి మించి 100/-కి తగ్గించి జీతాలుండరాదని కోత తీర్మానాలు పెట్టగా కాంగ్రెస్ సభ్యులు మెజారిటిబలంతో, వెగ్గకుండా చేశారనీ, వచ్చే శాసనసభలో దీనివిషయం చర్చలకు రావచ్చునంటూ టీచర్లవర్గీకుతులకు నాయకులు యీ మొసలికంటి నీరు కార్చడం భుక్తికా ముక్తికా? అని ప్రశ్నించారు

ఉపాధ్యాయ సంఘం గద్వాలశాఖ కార్యదర్శి శ్రీపురుషోత్తమరావు పేకమిటీ సిఫార్సులనుండి ఉద్యోగుల పరిస్థితుల పరిణామాలు వివరిస్తూప్రభుత్వం పునరాలోచించి న్యాయం కలుగజేయాలనీ యి పుటి నిర్ణయాలకు ఉద్యోగులు లొంగరాదనీ నిర్ణయిస్తూ ప్రతిపాదించినతీర్మానం యేకగ్రీవంగా అంగీకృతం అయినందుకు ఉపాధ్యాయులకూ సభికులకూ అభినందనాలు అర్పించినారు

శ్రీమతి ఇందిరాగాంధీకి ధేబర్ అభినందనలు

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో విజయాన్ని సాధించగలదని ఆశాభావం

గ్వాలియర్, ఫిబ్ర 8

శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు ఆమెను అభినందిస్తూ అధ్యక్ష పదవిని విరమించుకొంటున్న శ్రీ యు ఎన్ ధేబర్ నేడొక లేఖ్రాగాం యిచ్చారు-

ప్రస్తుతం పదయాత్రలోనున్న శ్రీ ధేబర్ శ్రీమతి ఇందిరాగాంధీ భారత యువతీమణుల ప్రతినిధిఅనీ, మహోన్నతమైన యీ దేశ పునర్నిర్మాణ కృషిలో దీక్షతోకూడిన ఆమ సేవ అత్యవసరమనీ పేర్కొన్నారు దేశం కొరకు ఆమె నిజాయితీతో సేవాధర్మంతో తన కర్తవ్యాన్ని నిర్వహించి మనల్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడంలో చాల పరకూ కృషి చేస్తుందనడంలో సందేహంలేదని శ్రీ ధేబర్ అన్నారు

శ్రీ ధేబర్ లేఖ్రాగాంలో యింకా యిలా ఉన్నది గౌరవమైన యీ గొప్ప పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనమిమ్ము అభినందించి మీ ముందున్న గురుతర బాధ్యతను జయప్రదంగా నిర్వహించాలని ఆశాంక్షిస్తున్నాను ఈ కృషిలో నేను యికర కాంగ్రెసువాదులు వర్కింగ్ కమిటీ సభ్యులు శక్తికొలదీ మీతో సహకరించగలం దేశ పునర్నిర్మాణానికి ఎవరి సేవలు అవసరమో ఆ యువతీ యువకులకు మీరు ప్రతినిధిగా ఉన్నారు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను

సభ్యుడుగా శ్రీ ఎస్ నీలకంఠన్ నియామకం

హైదరాబాదు, ఫిబ్ర 8

భారతప్రభుత్వ శాస్త్రీయ శాఖ రిజైర్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎస్ నీలకంఠన్ రిటైరయిన శ్రీ వి వేణా నందమూర్తి స్థానే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యుడుగా నియమించబడినారు ఆయన తూర్పు గోదావరి జిల్లాకు చెందినవారు షెడ్యూలు కులానికి చెందినవారు

హరిజనుల మధ్య కొట్లాటలో ఒకరి మృతి

మధురై ఫిబ్ర 8

రామ్నాడు జిల్లాలోని సత్తూర్‌కు సమీపంలో హరిజనులలోని రెండు వర్గాలమధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మరణించారు

కొల్లపత్తిని రావిపత్తి గ్రామాల హరిజనులు ఒక చెర్వు నీటిని పంచుకొనడంలో ఈ తగాదా జరుగుతూ దేరినది ఉభయ పక్షాలు లారీలను ఉపయోగించుకొన్నవి ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధింపబడినది

జపాన్ యువరాజు వివాహం

టోక్యో ఫిబ్ర 8

జపాన్ యువరాజు అకిటో కు అతనిభార్యగా నిర్ణయించబడినకుమారి మిచికోషోడాకు ఏప్రిల్ 10వ తేదీన వివాహం జరగాలనినిర్ణయించబడింది

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

ఆంధ్రనాటక కళాపరిషత్ ప్రత్యేకోత్సవాలు

1959 ఫిబ్రవరి 4 5. 6 7 తేదీలలో

హైదరాబాద్ ఎగ్జిబిషన్ థియేటర్‌లో

బొంబాయి నాట్యఅకాడమి ప్రిన్సిపాల్ శ్రీ హెర్బెర్ట్ మార్షల్ చే 4వ తేది ఉదయం 10 గంటలకు ఉత్సవాలు ప్రారంభించబడును ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు

నాటకాలు ఏకాంకికలపోటీ బొంబాయి నాట్యసంఘ ప్రధాన కార్యదర్శిని శ్రీమతిఆయిదాలోబోచే ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించబడును

విప్లవయోధుల సభ

హైదరాబాద్ ఫిబ్ర 2

దక్షిణ భారతజాతీయవిప్లవకారుల సభ 1 వ ఫిబ్రవరి 1969 ఆదివారము హైదరాబాదులో జరిగింది సభకు ఆంధ్ర, తమిళ, కన్నడ, మలయాళ ప్రదేశముల నుంచి ప్రతినిధులు 80 మంది వచ్చారు

కాకినాడ బాంబు కేసులో నొకరగు శ్రీచిలకమర్తిసత్యనారాయణాచార్య, ఎడిటర్ [శ్రమజీవి, రాజమండ్రి వారు సభకు అధ్యక్షత వహించారు

సభవారు గత నెలలో ఢిల్లీలో జరిగిన అఖిలభారత జాతీయవిప్లవకారుల మహాసభను విజయప్రదముగా నిర్వహించి జరిపించిన శ్రీ కె ఎ నటరీయం పి కాకూరి బాంబు కేసు శ్రీ రాజా మహేంద్రప్రతాప్ లాహోర్ కుట్రకేసు, యం పి గార్ల సేవను కొనియాడుచూ, ఆ సభవారు చేసిన తీర్మానములను హృదయానందకరముగా ఆమోదించి సహకరించి పని చేయుటకు తీర్మానించి యీ దిగువ సభ్యులను సంఘముగా నియమించడమైనది చైర్మన్ శ్రీ చిలకమర్తి సత్యనారాయణాచార్య రాజమండ్రి ఎడిటర్సు శ్రీ పి శేషగిరిరావు హైదరాబాదు శ్రీయస్ రంగరాజన్ (మదరాసు బాంబు కేసు) మధుర శ్రీ కె నారాయణ నంబియార్ (మదరాసు కుట్రకేసు) కెన్నమూరు శ్రీ పి రామస్వామి, (విరుదునగర్ బాంబు కేసు) కడలూరు శ్రీ యం శివాయి, [ఊటి బాంబు కేసు] మెంగళూరు విప్లవ యోధుడు శ్రీఅల్లూరి సీతారామరాజు జన్మదినము ప్రభుత్వ సెలవుదినముగా ప్రకటించవలసినదిగా ఆంధ్రప్రభుత్వమును కోరుచూ తీర్మానించడమైనది

పార్లమెంటుకు సోషలిస్టు అభ్యర్థి ఎన్నిక

వారణాసి ఫిబ్రవరి 3

కాశీయా చందూలాయ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో శ్రీయు నారాయణసింగ్ సోషలిస్టు ఎన్నికయినారు

వీరు తమప్రత్యర్థి జగన్నారాయణ దూబే (కాంగ్రెస్)ను 85867 ఓట్ల మెజారిటీతో ఓడించారు ప్లానింగ్ కమిషన్ సభ్యునిగా టి, ఎన్ సింగ్ నియామకంతో అతను తన పార్లమెంటరీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడం వల్ల ఈ ఖాళీ ఏర్పడి ఉపఎన్నిక జరిగినది

అగ్ని ప్రమాదం

హైదరాబాద్, ఫిబ్ర 3

మహబూబునగరంజిల్లాలోని అచ్చంపేటలో పోలీస్ కానిస్టేబుల్స్ నివసించే ఆయిదు గుడిసెలకు నిప్పంటుకొన్నది ఈ అగ్నిప్రమాదం వలన రు 2 వేల విలువగల ఆస్తినష్టం సంభవించింది

తామర ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స

తయారు చేసినది

జోన్ కెమికల్ కంపెని

88 సి న్యూ ప్రభాదేవిరోడ్, బొంబాయి - 8



బ్రాంచి ఆఫీస్

3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

విళంబి సం॥ పుష్య బ॥ గాంధీ శె 4-8 మూలల 11-28 ఉ వ 8-6 ల 9 88వరకు రా వ 9 51 మొ 11-28 వరకు (శాలివాహన శకము 15-11-1890) 1969 ఫిబ్రవరి 4 బుధవారము

సుఖం

"తగిన పరిశ్రమ చేసినపుడే మనకు సరియైన సుఖం లభిస్తుంది స్వరాజ్యం సిద్ధించడంవల్ల సుఖించడానికి ఒక మార్గం మాత్రం ఏర్పడింది ఇక మనం సమైక్యాన్ని సాధించుకుంటే పూర్తి సుఖాన్ని అనుభవించగలము"

--- వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1969 ఫిబ్రవరి 4

బుధవారము

శ్రీమతి ఇందిరాగాంధి

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి యేకగ్రీవముగా యెన్నుకొనబడినట్లు ప్రకటన జరిగినది దేశమందలి కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ సామఖూతిపరులు యీ యెన్నికకు హర్షించగలరని నిస్సందేహముగా చెప్పవచ్చును విశేషించి మహిళా లోకమునకు యీ యెన్నిక అత్యంతసంతోషకరము అనేక సంవత్సరాలనుండి మహిళామణి యెవరును కాంగ్రెస్ అధ్యక్ష పదవినిఅలంకరించలేదు స్వతంత్ర భారతములో ప్రప్రథమముగా యీ పదవికి యెన్నుకొనబడిన విదుషీమణి శ్రీమతి ఇందిరాగాంధి పురుషులతోపాటుస్త్రీలకు అన్నిరంగాలలోను సమాన హక్కులు మన దేశమున లభించుచున్నవని చెప్పుటకు ఇదిఅనేక నిదర్శనాలలో నొకటి

ఇంతకు పూర్వము అనగా దేశము స్వాతంత్ర్యము పొందుటకుపూర్వము ముగ్గురు స్త్రీలు కాంగ్రెస్ అధ్యక్షుపదవిని అలంకరించియున్నారు శ్రీమతి అనీబిసెంటు, శ్రీమతి సరోజినీదేవి, శ్రీమతి నేరుగుప్త (ఈమెకొంతకాలము మాత్రమే పనిచేసినది) గారలు కాంగ్రెస్‌కు నేతృత్వము వహించియుండిరి శ్రీమతి అనీబిసెంటు, శ్రీమతి సరోజినీ దేవి గారలు తమ మేధాశక్తిచేత,వైదుష్యముచేత అద్భుతమైన వక్తృత్వశక్తిచేత, రచనా సామర్థ్యముచేత సమస్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వీరనారీమణులు శ్రీమతిఇందిరాగాంధి యీఉభయులవలె గొప్ప మేధాశక్తి, వచోవిలాసము, రచనాప్రావీణ్యము కలిగియుండకపోయినప్పటికిని, స్వదేశ విదేశాలలో ఉత్తమ విద్యను పొందిన విదుషీమణి, అనేక సంవత్సరాల నుండి కాంగ్రెస్‌లో సేవజేయుచు అనేక కాంగ్రెస్ సంఘాలలోపని జేసిన, నిరంతర దేశసేవా పరాయణయైన శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ నిర్వహణను గూర్చి మంచి అనుభవము కలిగి యున్నది ఈయనుభవానికితోడు ఆమె విదేశాలలో విశేషముగా పర్యటన గావించి, అక్కడిప్రముఖులతో పరిచయమునొంది, అక్కడి పరిస్థితులను చక్కగా తెలుసుకొని యున్నది మనదేశ సమస్యలు ఆమెకు కరతలామలకములై యున్నవి ఈ అనుభవము కాంగ్రెస్‌కు సారధ్యము వహించుటకు ఆమెకు మిక్కిలి ఉపయుక్తము కాగలదు

ఇందిరాగాంధి తమ వంశములో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి యెన్నుకొనబడిన మూడవ వ్యక్తి ఆమె తాతగారు మోతీలాల్ నెహ్రూగారు కాంగ్రెస్‌కు నేతృత్వము వహించియుండిరి మోతీలాల్ నెహ్రూగారి, తరువాత ఆమె పితృపాయిలు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా యెన్నుకొనబడియుండిరి తండ్రి, తనకుమారునికి కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అర్పించి, తాను విరమించినసదిదర్శనము కాంగ్రెస్ చరిత్రలో మోతీలాల్, జవహర్‌లాల్‌లకక్కటే శ్రీజవహర్‌లాల్ మొట్టమొదటిసారి 1929 సంవత్సరమునలాహోర్ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా యెన్నుకొనబడియుండిరి సరిగా ముప్పది సంవత్సరాల తరువాత, యీ నాడు మూడవతరానికి చెందిన శ్రీమతిఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షురాలగుచున్నది నెహ్రూ కుటుంబము మూడు తరాలనుండి తమ సర్వస్వము దేశసేవకు అర్పించి యున్నది ఈ త్యాగము, యీఅనుభవము మరియు స్వార్థరహితమైన దేశసేవవలన శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు అధ్యక్ష పదవికి సర్వవిధాల యోగ్యురాలగుచున్నది

ఈ నాడు దేశములో అనేక క్లిష్ట సమస్యల పరిష్కారము జరుగవలసియున్నది కాంగ్రెసులోని ఆంతరంగిక విభేదాలు పెచ్చు పెరిగిపోయినవి ప్రతి రాష్ట్రములోను స్వార్థప్రయోజనాలకొరకు ఆశమాలను బలిగావించుచున్న నిదర్శనాలుగోచరించుచున్నవి అధికారదాహము, వ్యక్తిగత ప్రయోజనాలు మరియు బాలికలు కాంగ్రెసు అస్తిత్వమునకు ముప్పు తెచ్చిపెట్టు ప్రమాదము యీ నాడు గోచరించుచున్నది ఈపరిస్థితులలో కాంగ్రెసుఅధ్యక్ష పదవి సంతోషకరమైన పదవి కాదు నిజానికియీనాడు యీ పదవి ఒక ముండ్ల కిరీటమనియే చెప్పవలసి యున్నది శ్రీమతి ఇందిరాగాంధితనశక్తిసామర్థ్యాలచేత, స్వార్థ రహితమైన కృషిచేత, త్యాగ సంపదచేత, అనుభవముచేత కాంగ్రెసు సంస్థనుపటిష్ఠముచేసి, సంస్థను అభ్యుదయ మార్గమున ముందుకు తీసికొని పోగలదీని ఆశించవచ్చును

హైదరాబాదు జిల్లాలో చిన్న మొత్తాల పొదుపు

గత సంవత్సరంకన్నా అధికఅభివృద్ధి

హైదరాబాద్, ఫిబ్ర 3

గత సంవత్సరం చిన్న మొత్తాల పొదుపుఉద్యమం క్రింద హైదరాబాదు జిల్లాలో సేకరించబడిన దానికి రెండింతలు ఈ సంవత్సరం సేకరించ బడినందుకు హైదరాబాదు జిల్లా కలెక్టర్ ఎన్ కె గురుస్వామి రాష్ట్ర ఆర్థిక మంత్రి కె బ్రహ్మానంద రెడ్డి అభినందించారు గత సంవత్సరం హైదరాబాదు జిల్లాలో చిన్నమొత్తాల పొదుపు ఉద్యమం క్రింద రు- 25 లక్షలు వసూలు అయినవి కాగా ఈ సంవత్సరం రు- 45 లక్షల 21వేలు సేకరించ బడినవి

గనులలో భద్రతకు తీసుకోవలసిన చర్యలు

ధన్‌బాద్ సమావేశం సిఫార్సులు

ధన్‌బాద్ ఫిబ్ర 3

గనులలో ప్రమాదాలను నివారించడం విషయమై చర్చిస్తున్న సాంకేతిక నిపుణులు కార్మికులు యజమానులు ప్రభుత్వ ప్రతినిధులు పార్లమెంటు సభ్యుల సమావేశం ఇక్కడ సమాప్తం అయింది ఈ సమావేశం గనులలో ప్రమాదాలను నివారించడానికి సమగ్రమయిన సిఫార్సులనేకం చేసింది సమావేశానికి కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబీద్‌అలీ అధ్యక్షత వహించారు

గనులలో భద్రతకు తీసుకోవలసిన చర్యలనుగురించి ప్రచారం చేయడం సిబ్బంది కార్మికులు జాగరూకులయి ఉండేటట్లు చూడడం, కార్మిక బలాన్ని సుస్థిర ప్రాతిపదికపై యేర్పాటు చేయడం ఇత్యాది చర్యలు సమావేశంలో సూచించబడ్డాయి

గనులలో భద్రత నెలకొనాలంటే కార్మికబలాన్ని సుస్థిర ప్రాతిపదికపై సమీకరించాలనీ, వీలయినంత వరకు స్థానిక కార్మికులకే ప్రాముఖ్యతఇవ్వాలనీ, పథకారు సూచించారు

అలసటకు హేతువు లేమిటో శాస్త్రీయంగా పరిశీలించడానికి నిపుణుల సంఘాన్ని ఒకదానిని నియమించాలని సభ్యులు సూచించారు ఆ సంఘం పనిగంటల విషయం కూడా పరిశీలించాలి

కార్మికుల శరీర పాటవం సరిగా ఉంటే ప్రమాదాల సంఖ్య తగ్గుతుందనీ కార్మికులను నియమించేటప్పుడు ఒకసారి ఆ తర్వాత రెండేండ్ల కొకసారి వైద్యపరీక్ష చేయించాలనీ సిఫార్సుచేశారు గనికార్మికులకు వసతి కుంచినిటి సరఫరా పారిశుద్ధ్యపు పర్యాట్లకు ప్రాముఖ్యం ఇవ్వాలి

కార్మికుల ఉద్యోగుల శిక్షణ పథకాలను కూలంకషంగా పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించాలని సూచించారు

పశ్చిమ జర్మనీలో భారతీయ వాణిజ్య పెంపుదల సంస్థ స్థాపన

భారతదేశ ఎగుమతి సరుకులను గూర్చి జర్మన్‌లకు తెలియజెప్పే నిమిత్తం

న్యూఢిల్లీ ఫిబ్ర 3

పశ్చిమ జర్మనీలో భారతదేశ ఉత్పత్తుల ఎగుమతిని పెంపొందించేందుకు ఆ దేశంలో ఒక భారతీయ వాణిజ్య పెంపుదల సంస్థను నెలకొల్పనున్నారు ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఫ్రాంక్‌ఫర్టులోనూ, ఒక బ్రాంచి కార్యాలయం హాంబర్గులోను వుంటాయి

ఈ సంస్థ జర్మన్ ప్రజల అభిరుచులను, వారి కిష్టమయ్యే సరుకులను గురించిన పరిశీలనలుజరిపి మార్కెటు పరిశోధనలనూ, సర్వేలనూ నిర్వహించి జర్మనీలోని వాడకందార్ల అవసరాలను భారత దేశంలోని ఎగుమతి వ్యాపారులకు తెలియజేస్తుంది

జర్మనీలోని వ్యాపార సంస్థలు, దిగుమతి వ్యాపారులు, పెద్ద అంగళ్ళ వారితోనూ యీ సంస్థ సంబంధాలు ఏర్పరుచుకొని భారతదేశ సరుకులను గురించి వారికి తెలియజెపుతుంది ఇందుకవసరమైన ప్రచారాన్ని కొనసాగించి జర్మనీలో జరిగే సంతలు, ప్రదర్శనాలలో భారతీయ సంస్థలు పాల్గొనడానికి తగిన ఏర్పాట్లుచేస్తుంది పశ్చిమ జర్మనీకి వెళ్ళే భారతీయ వ్యాపారులకు అన్ని విధాలా సహాయపడుతుంది భారత దేశంనుంచిఎగుమతిదారులు తమకు లభ్యంకాగలవన్న విషయాన్ని జర్మనీలోని కొనుగోలుదార్లు తెలుసుకోడానికి యిలాంటి సంస్థ విశేషంగా పురయోగపడుతుంది

ఈ సంస్థను కొన్ని అభ్యుదయదేశాలలోని ఎగుమతుల పెంపుదల సంస్థల నమూనాలో నెలకొల్పుతారు ఇది వ్యాపార పద్ధతిలో పనిచేస్తుంది

శ్రీమతి ఇందిరాగాంధి పదయాత్ర

అలహాబాద్ ఫిబ్ర 3

భారత జాతీయ కాంగ్రెసుకుఅధ్యక్షురాలుగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరా గాంధి అలహాబాద్ జిల్లా లోని ప్రధాని నెహ్రూ నియోజకవర్గంలో పదయాత్రి చేసినది శ్రీమతి గాంధి హాండియా తహసీల్‌లోని అరడజను గ్రామాల పదయాత్రచేసినది ప్రతాపపూర్ డెవలప్‌మెంట్ బ్లాక్ ప్రాంతములో పార్వతీదేవి కన్యావిద్యాలయమునకు ప్రారంభోత్సవం చేసినది

రైల్వే పోలీస్‌కు గాయాలు

భోపాల్, ఫిబ్ర 3

అనుమానాస్పదమయిన పరిస్థితుల్లో తిరుగాడుచున్న ఒక ప్రయాణికుని వెన్నాడుటవల్ల అతను, రైల్వే పోలీసుపై ఎక్సైర్‌తో కాల్పుల జరిపాడు భోపాల్ రైల్వే స్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది

దేశానికి ఏకైక సామ్యవాద పక్షం నేడెంతో అవశ్యకం

పార్టీనుండి బహిష్కరింప బడిన సోషలిస్టు నాయకుడు శ్రీ పి.వి-జి-రాజు ఉద్ఘాటన

హైదరాబాద్ ఫిబ్ర 3

దేశానికీనాడు సామ్యవాద లక్ష్యముతో కూడిన ఏకైక పక్షం అవశ్యకత ఎంతయినా ఉన్నదని సోషలిస్టు నాయకుడు శ్రీ పి-వి-జి- రాజు నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు పి-ఎస్-పి-లో చేరడానికై ఒక సంప్రతింపుల సంఘంగా ఏర్పడినందుకు శ్రీ రాజును మరి అయిదుగురిని సోషలిస్టు పార్టీ బహిష్కరించిన విషయం పాఠకులు ఎరిగినదే సోషలిస్టు రాజకీయాలను నిర్భయంగా వెలువరించాల్సిన తరుణమిది అని కూడా ఆయనన్నారు

సోషలిస్టుపార్టీ ప్రజా సోషలిస్టు పార్టీల నిర్బంధ సమ్మేళనకు ఎ-ఎస్-ఎ- అంగీకరించిఉన్నట్లు కూడా శ్రీ పి-వి-జి- రాజు నేడు తెలియజేశారు పైటికివెబుతున్నన్నివిశేషాలేమీ యీ పార్టీలమధ్య లేవని ఉభయ పార్టీలలో బాధ్యతగల నాయకులు అంగీకరించారట

తన భవిష్యత్తును గురించి వివరిస్తూ శ్రీ పి- వి- జి- రాజు ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీలో 99 శాతం తనవారు యాయులేఉన్నారనీ కాగా తనబహిష్కరణను గురించి నిర్ణయం పైన రాష్ట్ర సోషలిస్టు కమిటీ మరోనిర్ణయము గైకొనగలదనీ అన్నారు రాష్ట్ర నాయకులపై క్రమశిక్షణచర్య కూడదని కూడా కేంద్రకమిటీని ఒక తీర్మానము ద్వారా రాష్ట్ర కమిటీ హెచ్చరించిన విషయం శ్రీ రాజు ప్రస్తావించారు- గత అయిదునెలలుగా కేంద్ర కమిటీ ఒక్కొక్కరనే పార్టీనుండిబహిష్కరిస్తున్నదనీ పార్టీ స్థాపన సమయములో ఇలాంటి పరిస్థితి రాగలదని ఎవ్వరూఊహించలేదు కాబట్టిఇలాంటి బహిష్కరణలకు సోషలిస్టుపార్టీ నిబంధనావళిలో ఎలాంటి రక్షణ-అపీల్ సౌకర్యాలు లేవనీ కూడా ఆయన అన్నారు-

బహిష్కరణలనుగూర్చి మధ్యప్రదేశ్‌శాఖ కూడా కేంద్ర కమిటిని హెచ్చరించింది ఆంధ్రప్రదేశ్ కమిటి మరో అడుగు ముందుకువేసి క్రమశిక్షణచర్య తీసుకుంటే విడిపోతామని కూడా హెచ్చరించినది-

దేశంలో ఏకైక సామ్యవాద ఉద్యమ నిర్మాణానికై మార్చిలో జరిగే వార్షికసమావేశంలో రాష్ట్రకమిటీలు తీర్మానాలు తేగలవని శ్రీ రాజు తెలిపారు

ఒక సోషలిస్టు ఉద్యమంలోనేకాక అన్ని పార్టీల్లోనూ క్లిష్టపరిస్థితులేర్పడుతున్నాయనీ అభివృద్ధి నిరోధకశక్తులు ముందు రంగంమీదికి వస్తున్నాయనీ యీ పరిస్థితుల్లో పార్టీ ఆందోళనాత్మక దృక్పథాన్ని కాక జాతి నిర్మాణ కార్యక్రమాలవట్ల శ్రద్ధవహించాలి అందుకని గజానాన్ని ఒక్కసారి సింహావలోకనం చేసుకోవలసిందిగా సోషలిస్టుపార్టీని కోరుతున్నాను అని శ్రీ పి వి జి రాజు తెలియజేశారు

పార్టీ ప్రజాస్వామ్యంపై ఆధారపడి నడిచే పాశ్చాత్య సామ్యవాద వైఖరి పనికిరాదని శ్రీ జయప్రకాశ్ నారాయణ చెల్లడించిన అభిప్రాయంతో శ్రీ రాజు అంగీకరించారు భారతీయ సమున్నతాదర్శాలకు అనుగుణమైన ఏకైక సామ్యవాద రీతి మనదేశంలో ఏర్పడాల్సిన అవశ్యకత ఉందని శ్రీ రాజు పేర్కొన్నారు

దేశంలో సామ్యవాద ఉద్యమానికి మూలకందమైన ప్రజా సోషలిస్టు పార్టీలో లీనం కావడానికి తాను సుముఖుడనని శ్రీ రాజు ప్రకటించారు-

రాంది నియోజకవర్గంనుండి పార్లమెంటుకు ఎన్నికయిన శ్రీ ప్రభునారాయణ సింగ్‌ను సోషలిస్టువర్గంలో చేరాల్సిందిగా నేడు పార్లమెంటరీ సోషలిస్టువర్గ నాయకుడుగా శ్రీ పి-వి- జి- రాజు ఆహ్వానించారు

వచ్చే ఎప్రిల్‌లో విశాఖ జిల్లా అలమందలో సోషలిస్టు కార్యకర్తల అధ్యయన శిబిరం ఏర్పాటుకుందనీ దానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రారంభోత్సవం జరుపుతారనీ కూడా శ్రీ రాజు తెలియజేశారు- ప్రేంసమాజాది పతి శ్రీ చేతనానంద సరస్వతి శిబిరానికి అధ్యక్షత వహిస్తారు ఈ శిబిరానికి శ్రీ రాజు తనజమీందారీలోని తుది శకలం 45 ఎకరాలను అంకితం చేశారు- మరో మూడేళ్ళు ఎం- పి గా తన ధర్మం తాను నిర్వర్తించినతరువాత ఆ అశ్రమంలోనే శిబిరం ఉండేవిషయం అలోచిస్తానని శ్రీ రాజు అన్నారు-

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర సర్వసభ్య సమావేశము హైదరాబాదులోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసుకు దగ్గరలోనున్న సభ కార్యాలయ భవనమందు 8వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగును

బెంగ్లూర్‌లో సోషలిస్టుల సభలు

మార్చి 14, 15 తేదీలలో

హైదరాబాదు, ఫిబ్రవరి 3

ఆంధ్రప్రదేశ్, మైసూర్ కేరళ తమిళనాడు సోషలిస్టులసభలు మార్చి 14 15 తేదీలలో బెంగ్లూర్ లో మండల ప్రాతిపదికపై జరుగుచున్నవి

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ ఛెయిర్‌మన్ ఎచక్రధర్ ఆంధ్రప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ ఛెయిర్‌మన్ ఎస్ బి గిరి ఈ సమావేశాల్ని ఏర్పాటు చేస్తున్నారు

ఈ సభలందు సోషలిస్టువర్గాల ఏకీకరణ ఆహార సమస్య శ్రామికవర్గ పోరాటం మున్నగు అంశాల చర్చిస్తుంది

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం పోటీల ఫలితాలు

కర్నాటక సంగీతంలో బహుమూనార్హతఎవరికీలేదుకూచిపూడినృత్యంలో ప్రథమబహుమతి రాలేదు

హైదరాబాద్, ఫిబ్రవరి 3

రాష్ట్ర సంగీత నృత్య నాటకోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఎగ్జిబిషన్ థియేటర్‌లో కర్నాటక సంగీతం కూచిపూడి నృత్యం హిందూస్థానీ సంగీతం, హిందూస్థానీ ఏకాంకికల పోటీలను నిర్వహించింది

తెలుగు నాటికా నాటక పోటీలు ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రత్యేక మహాసభల సందర్భంగా రేపటినుండి ఎగ్జిబిషన్ థియేటర్‌లోనే నిర్వహించబడుతాయి

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం నిర్వహించిన కర్ణాటక సంగీత పోటీలో (రాగం, తానం పల్లవి) బహుమానార్హత ఎవ్వరికీ లేదని నిర్ణేతలు ప్రకటించారు నిర్ణేతలుగా శ్రీ వింజమూరి వరదరాజయ్యంగార్ శ్రీ పి వి రమణరావు శ్రీమతి చేమలతాదేవి ఆనందరావు వ్యవహరించారు కూచిపూడి నృత్య పోటీలో కూడా ప్రథమబహుమానస్థాయిని ఎవరూ అందుకోజాలనందున ద్వితీయ బహుమతి (రూ॥ 100) కుమారి కిలాంబి రాజకుమారికి ఇవ్వబడింది ఈ పోటీకి శ్రీ నటరాజ రామకృష్ణ కుమారి కాంచనమాల నిర్ణేతలుగా ఉన్నారు

ఇక హిందూస్థానీ సంగీత పోటీలో [ధ్రుపద్ ఖ్యాల్ విలంబిత్] ప్రథమ బహుమతి [రు 200] శ్రీ ఉత్తమరావు పాటిల్ ద్వితీయ బహుమతి [రు 100] శ్రీమతి అశాలతా కులకర్ణి పొందారు ఇందుకు శ్రీ బాపూరావు శ్రీ పి- కె- ధగే, శ్రీ పి- వి రమణరావు నిర్ణేతలుగా ఉన్నారు హిందూస్థానీ ఏకాంకికలపోటీలో ప్రథమబహుమతి [రు- 100] ఇండియన్ ఆర్ట్స్ సొసైటీ ప్రదర్శించిన దూ ప్రాసవేరాకు ద్వితీయ బహుమతి [రు- 50] ఫైన్ ఆర్ట్సు అకాడమి ప్రదర్శించిన ఎకస్ట్రాకు లభించాయి- నిర్ణేతలుగా శ్రీ టి-శేషాచార్య, మిస్ కాంగా డా॥ బి జి- రవడే వ్యవహరించారు-

వివిధ రాజకీయ పక్షములు, కార్మికసంస్థల హామీ

'డి-డే' బహిరంగసభలో నాయకుల ప్రకటనలు

హైదరాబాదు, ఫిబ్ర 3

ఫిబ్రవరి 1వ "డి డే" సందర్భంలో జంటనగరముల తరపున సమావేశ పరుచబడిన ప్రజాపక్షాలకు బహిరంగ సభయందు వివిధవక్తములకు చెందిన రాజకీయ నాయకులు, ప్రముఖ శాసన సభాసభ్యులు రైతు కార్మిక సంస్థల అధినేతలు, ఆంధ్ర ప్రదేశ్‌లోని రెండు లక్షల యస్- జి- ఓ లు ఉపాధ్యాయులు నాల్గవతరగతి ఉద్యోగులకు పే కమిటీ సిఫారసులద్వారా ఉత్పన్నమైన హానిని తొలగించుటకు వారికనీసపు కోర్కెలసాధనకయి తీసుకొనబోవు యెట్టిచర్యల పట్లనయినను తమ పరిపూర్ణ సహకారము అందదండలు లభింపగలవనియు రాష్ట్ర పరిపాలనాభారమంతయు వహించుచున్న యస్, జి- ఓ సంస్థలు, రాష్ట్ర నిర్మాణమునకు పునాదిలయిన ఉపాధ్యాయుల ఐక్యత సంఘటిత శక్తుల ద్వారా ఉద్యమవిజయం చేకూరగలదనియు ఉద్ఘాటించారు బ్రిటిషు హయాములోని ప్రభుత్వోద్యోగుల నియమావళిని ఆవలికెట్టి ప్రజాస్వామ్య హక్కులను ప్రకటించినందుకు, క్రమశిక్షణలో నినాదరహితముగ అపూర్వ మయిన ఊరేగింపును నిర్వహించినందుకు ఉద్యోగులను వక్తలు తమ ప్రసంగాలలో తమ ప్రత్యేక అభినందనములు తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి పి రాఘవాచారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది

ఆంధ్ర ప్రదేశ్ యస్ జి- ఓ సంఘపు పతాకమును ప్రారంభంలో సంఘాధ్యక్షులు శ్రీ జి- రామచంద్రరావు ఎగురవేసి పతాక ఆశయములు ఆదర్శములను చదివిరి సభ్యులందరూ ప్రమాణస్వీకారము చేసిరి 4వ తరగతి ఉద్యోగుల జండా ప్రతిష్ఠను కార్యదర్శి శ్రీ జానకిప్రసాద్ జైస్వాల్ కావించిరి శ్రీ ఎ సుబ్బారావు అండ్ పార్టి దేశమంటే మట్టికాదోయి అనుగీతమును శ్రీ యస్ సి శేషాచలం లలూనా గారలు సభా ప్రార్థనను చేసిరి

శ్రీ వి పి- రాఘవాచారి తమ ప్రారంభోపన్యాసములో పే కమిటి సిఫారసులు రాజకీయంగ సాధింపబడనివి కావైక్యతను తెలంగాణా ఆంధ్రుల మధ్య పాదించి, రెండులక్షల ఉద్యోగులను కార్మికశాఖ్యత ఘట్టముగ అశక్తం చేశాయని వ్యాఖ్యానించారు యస్ జి- ఓ- ల సంఘాలు, సెక్రెటేరియట్ సంఘం వర్గీకరణగల ఉద్యోగుల సంఘం ప్రభుత్వోపాధ్యాయ సంఘములే కాకుండ ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయి ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ సెకండరీ ఉపాధ్యాయ సంఘములుకూడ డి- డే కార్యక్రమాలలో రాష్ట్రమంతటా పాల్గొనుచున్నారని తెలియజేశారు- సంయుక్త కార్యాచరణ నిమిత్తి ప్రస్తుతం 84 000 యస్ జి- ఓ లు 28,000 ప్రభుత్వోపాధ్యాయులతో యేర్పడినదనియు తమ డిమాండ్లను సాధించేవరకూ యెట్టి త్యాగములకయినా సిద్ధమేనని హర్షధ్వనులమధ్య ప్రకటించారు ప్రభుత్వంచేయబోవు సామదానభేద దండోపాయముల నెవరు సరుకు చేయక, ఆఖరివరకు ధైర్యము, ఉత్సాహము లక్ష్యతల ప్రోదరిపిన బలమినదని సభికులను కోరారు సిమ్మట ఆహ్వానించబడిన ఇపన్యాసకులు యీ క్రింది విధముగ ప్రసంగించారు

కోటి ఉపన్యాసకులు ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్సు డైరెక్టరు, ప్రొఫెసర్ యస్-కేశవఅయ్యంగారు ప్రసంగిస్తూ నేటి ప్రభుత్వం సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని ప్రతిపాదిస్తూ పెట్టుబడిదారుల సోషలిజమైన మొగ్గిస్తుచున్నదని విమర్శించి మనదేశం విదేశాంగ నీతి ప్రకటనీయమేకాని ఆర్థిక విధానాలలో పూర్తిగ రాజకీయ దాసత మృగ్యమగుటకు విచారాన్ని ప్రకటించారు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కనీసపు నెలవేతనం రు- 525నిర్ణయించబడగ నవజీవాలలో ప్రతి ఉద్యోగికి జీవనభృతి లభించుచుండగ క్రొత్త పే కమిటీ సిఫారసుల ద్వారా కూడ ఉపాధ్యాయునికి రు-500కన్న ఎక్కువ లభింప బోవుటను విమర్శించారు- జాతీయ జీవన ప్రమాణ నిర్ణయము, మానవ విలువల గుర్తింపు లోపించుటచేతనే, ఉపాధ్యాయుని ఆర్థికస్థితి పూరిగుడిసెలలో వసించు వారికన్న తక్కువగ ఉన్నదనియు విపరీతంగా తగ్గిపోవుచున్న కొనుగోలు శక్తిని పెంచుటకు ప్రభుత్వము యితర అభ్యుదయకరమయినదేశములనుండియైనా అనుభవమును గ్రహింపవలెనని కేశవ అయ్యంగార్ ఉపన్యాసంలో తెలిపారు

ఆంధ్రప్రదేశ్ చేర్పడుయూనియను కాంగ్రెసు కార్యదర్శి రాష్ట్రశాఖ యాన్ ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులయిన శ్రీ సత్యనారాయణరెడ్డి రాష్ట్ర కార్మిక సంఘములు, కేంద్ర ప్రభుత్వోద్యోగ సంఘముల తరపున యస్- జి- ఓ- లకు ఉపాధ్యాయులకు తమ హృదయపూర్వక సహకారమును ప్రకటించారు- మధ్యతరగతి ప్రజలస్థితి అభివృద్ధి చెందుటకు తమ సమైక్యబలమును ప్రభుత్వము ముందు ప్రదర్శించవనే కాని కార్యసఫలత చేకూరదని హెచ్చరించారు

రామాయణంలోని మాయలేడి

అనంతరము శాసనసభా సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుచూ సిఫారసులు ప్రైవేటు మెరుగుదిద్దినట్లుగ ఉన్నను ఫలితములు మాయలేడిద్వారా సీతకు జరిగిన ఆపదలకు దారితీయునవిగ ఉన్నవని వ్యాఖ్యానించిరి- ప్రభుత్వము ధరల కంట్రోలు చేయలేక పోవడం, ప్రతిపక్షుల నిర్మాణాత్మక సూచనలను కూడ లక్ష్యం చేయకపోవడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుటకు చిహ్నం కాజాలదనిరి- 1947 సం

జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ & స్లీన్‌వ్యాధులకు

ప్రతి నెల కార్యక్రమము

మా ఖాతాదారుల పొలత్యము లాభము కొరకు మా డాక్టరు ఈక్రింద తెలుపబడిన ప్రదేశములలో వాటి ఎదుట సమోదు చేయబడిన వేళల యందు సంప్రదింపులకు దొరుకగలరు.

స్థలము	తేది	సమయము	అడ్రసు
నెల్లూరు	6	9-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు	అజంతా కేఫ్ ట్రంక్‌రోడ్
సికింద్రాబాదు	8	9-0 12-0 గం॥	తాజ్‌మహల్ హోటల్ సరోజినీదేవి రోడ్
హైదరాబాదు	9	,	తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్
తెనాలి	12	9-0 11-0	కన్యకాపరమేశ్వరి సత్రము
గుంటూరు	14	,	మెసర్స్ మెడికల్ స్టోర్స్ కొత్తపేట
మచిలీపట్నము	16		మెసర్స్ ఆనంద్ ఫార్మసీ కెమిస్ట్సు మెయిన్‌రోడ్
రాజమండ్రి	19		మెసర్స్ ఈశ్వర్‌దాస్ అండ్ కో ఇండుకరంపెని ఏజంట్లు 9/101 ఇన్నీస్‌పేట
భీమవరం	20	,,	మెసర్స్ ప్రసాద్ సన్స్ అండ్ కో కెమిస్ట్సు
జంపడ్‌పూర్	15 తేది	ఉ॥ 9-0 నుండి 11-0 గం॥ సా॥ 4-0 నుండి 6-0 గం॥	నిటికెమిస్ట్సు సాకిచి
ఖరగ్‌పూర్	4 వ తేది	ఉదయం 9-0-11-0 గం॥ సాయంత్రం 3-0-5-0 గం॥	మెసర్స్ యునైటెడ్ మెడికల్ స్టోర్స్ కెమిస్ట్సుఅండ్ డ్రగ్గిస్ట్సు యన్ టి ఇ 155 రైల్వే మార్కెట్

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్

బ్రాంచీలు

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్ ఓరుగంటి వారివీధి 192/1 మహాత్మాగాంధీరోడ్ 17/329 నాగేశ్వరరావు విజయనగరం నటి కలకత్తా సంతులురోడ్

PO గాంధినగర్ విజయవాడ-2

అందమైన దుస్తులు

1 నైలాన్ జరీ చీరెలు 2 పార్కస్కిన్స్
3 బ్రోకెడ్స్ 4 షర్టింగులు

మిల్లువద్ద లభించు సరసమైన ధరలకే అమ్మబడును

పన్నాలాల్ సిల్క్ మిల్స్

ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-10

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనపు తూర్పుగేటు యెదుటగల మా స్టాల్‌ను జ్ఞాపకముంచుకోండి

అధునాతనమైనవి పెద్దమొత్తములో వివిధరకములుగలవు.

నిరాశచెందక త్వరపడి కొనండి

(SABA)

శతమూలికాదిలేహ్యము

ఇది మిక్కిలి పారవంతమగు 100 మూలికలచేతను ప్రశస్తమైన అభ్రక భస్మము మొదలగు 5 భస్మములతోడను తయారు చేయబడినది స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులను సవాయి మేహపుండ్లను ఎరుపు తెలుపు మచ్చలు బగ్గెలు, వ్రణములు స్త్రీల ఋతుశూలలు, నష్టసంతానము గర్భవిచ్ఛిత్తి అనగా 4వ మాసము మొదలు 8వ మాసమువరకూ గర్భముపోవుట నివారించి సంతానవతులుగా చేయును ఆశ వదులుకొనిన రోగులు దీనిని సేవించి పూర్ణారోగ్య మునొంది బంగారు పతకములను, యోగ్యతాపత్రికలను ఇచ్చియున్నారు. దీనితో మా ఋతుశూలగజకేసరి కూడ సేవించిన స్త్రీల ఋతుశూల నివారించి సంతానవంతులుగ చేయును లోపభూయిష్ఠకసిందూరముతో తు॥ 40 రు 18

15 నయాపైసలు పంపినచో 1959 సం॥రం కేలండరు ఇతర పూర్తి వివరములు ఉచితముగా పంపబడును

శ్రీ భుజంగరావు వైద్యశాల,

శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ

హెడ్డాఫీసు - తాళ్లరేవు, తూర్పుగోదావరి

నవీనరకముల దుస్తులు

ఉలెన్ నిట్కు, రయన్ స్యూటింగులు మరియు స్పెషల్ గ్వాలియర్ స్యూటింగు

ఉలెన్ ఎట్కు మరియు నూలు కోటు, ప్యాంట్ మరియు బుష్‌షర్టులకు చౌరధరలో నాణ్యమైన కట్ పీసులు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని మా స్టాలుకు దయచేయండి

ఆర్. వెంటోజి ఆర్. పి. వర్మ

పాపులు పత్తర్ గట్టియంగు గలవు

(A A)

ఫిబ్రవరి 5 న ఢిల్లీకి జిఫ్లన్ ప్రధాని రాక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2

ఆఫ్ఘనిస్తాన్ ప్రధానమంత్రి సర్దార్ మహ్మద్ దావుద్ ఫిబ్రవరి 5 వ తేదీన భారతదేశ పర్యటనకు బయలుదేరి వస్తున్నారు- ఆయన భారతంగల్ చండిఘర్, ఆగ్రా సింధ్రీ జంషెడ్‌పూర్, పూనా, బొంబాయి హైదరాబాద్‌లలో కూడ పర్యటిస్తారు

"మద్రాసు సింఫోనీ" ప్రప్రథమ కచేరీ

మద్రాసు ఫిబ్ర 2

ప్రసిద్ధ అమెరికన్ జాగ్రేయ కారుడు డాక్టర్ హెన్రీ కోవెల్ రచించిన మద్రాసు సింఫోనీని ప్రథమంలోనే మొట్టమొదట సారిగా 1959 మార్చి 8వ తేదిని తేనాంపేట కాంగ్రెసు గ్రౌండులోని బహిరంగ రంగస్థలంమీద న్యూయార్కు లిటిల్ ఆర్కెస్ట్రా సొసైటీవారు కచేరి జరుపనున్నట్టు మద్రాసు సంగీత అకాడమి నేడు వెల్లడించింది

డాక్టర్ కోవెల్ 1956 లో మదరాసు సంగీత అకాడమి వార్షికోత్సవాలలో పాల్గొన్నమీదట ఈ మదరాసు సింఫోనీని రచించారు ఇందులోగల కాళాలు, భావయుక్తంగా ఉపయోగింపబడినవి తన ఈ రచన కర్ణాటక సంగీతానికి మాటకు మాట రమారమిగా సరిపోయేది కాదనీ కాగా భారత శాస్త్రీయ సంగీత తత్వం భావాలపట్ల తనకుగల ప్రేమ మేధా గౌరవాలు తెల్పుకోటానికి చిన్న కానుక వంటిదని డాక్టర్ కోవెల్ చెప్పుకొన్నారు ఈ స్వరకల్పనను మద్రాసు సంగీత అకాడమికి ఆయన అంకితం చేశారు న్యూయార్కు ఆర్కెస్ట్రాతో పాటు మార్చి 8వ తేదీ సింఫోనీ కచేరిలో కొందరు భారతీయ సంగీత విద్వాంసులు కూడా పాల్గొంటారనుకొంటున్నారు

కవిరాజ్యమేలుతారు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ 4412

హైదరాబాదు, ఫిబ్రవరి 9

120 పేర్లు పల్లా ఒక్కంటికి

కొత్త బియ్యం	59-0-0 54-8-0
వెంబర్లు కొ॥	54-0-0 55-8-0
సాంబర్లు పా॥	86-0-0 88-0-0
కొత్తసాంబార్లు	57 0-0 60-0-0
మూకలు	82-0-0 44-0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0 74-0-0
కందులుపెద్దవి కొ॥	70-0-0 71-0-0
కందులుచిన్నవి కొ॥	88-0-0 65-0-0
మినుములు	67-0-0 69-0-0
సెనగలు కొ॥	69-0-0 71-0-0
తెల్లం	44-0-0 50-0-0
పెసర్లు కొ॥	58-0-0 62-0-0
తెల్లకొన్నలు	84 0-0 95-0-0
పచ్చకొన్నలు	85-0-0 86-0-0
మిరపకాయలు	120-0-0 175-0 0
పసుపు	50-0-0 65-0-0
వుల్లిగడ్డ కొ॥	12-0-0 18-8-0
చింతపండు కొ॥	70-0-0 78-0-0
నల్ల వులువలు	87-0-0 86-0-0
తెల్లనువ్వులు	90-0-0 105-0-0
పర్దలు	40-8-0 41-0-0
పెద్ద కందిపప్పు	90-0-0 94-0-0
చిన్న కందిపప్పు	86-0-0 87-0-0
సెనగపప్పు	65-0-0 66-0-0
పెసరపప్పు	84-0-0 86-0-0
మినుపప్పు	80-0-0 78-0 0
అంకపిండి	60-0-0 62-0-0
అరుదాలు	62-12-0
ఇలాతిళాయ	51-8-0 54-0-0
యెర్రనువ్వులు	90-0-0 94-0-0
యెర్రబొబ్బర్లు	55-0-0 57-0-0
	12 పేర్ల
అల్లం	7-0-0 8-8-0
యెల్లిగడ్డ	8-12 0 9-12-0
పల్కుకూనె	16 8-0
అలుగడ్డలు	8-12-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

మలక్‌పేటలో కవిరాజ వర్ధంతి

హైదరాబాద్ ఫిబ్ర 3

శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి వర్ధంత్యుత్సవము మలక్‌పేటలో జయప్రదముగా జరుపబడినది అభిమానులనేకమంది సమావేశమై స్మృత్యంజలి ఘటించారు శ్రీ త్రిపురనేని సుబ్బారావు గారు కవిరాజు చిత్రపటాన్ని పుష్పమాలాలంకృతము గావించారు కవిరాజు విరచితమైన సూతపురాణం ప్రథమాశ్వాసము లోని "ఏది చరాచరంబయిన సృష్టికి సర్వము మూలకారణం బేది యను ప్రార్థన పద్యంతో కార్యక్రమమారంభమైంది సభకు శ్రీ వి- వీరరాజు అధ్యక్షత వహించారు అధ్యక్షులు తమ తొలి పలుకులో కవిరాజు యొక్క జీవితవిశేషాలను వారి భావధోరణిని గూర్చి ఉపన్యసించారు

తర్వాత శ్రీ పి శె- రావు గారు మాట్లాడుతూ రామస్వామి చౌదరి గారి ఉద్యమం ఆంధ్రదేశంలోనిమూఢ విశ్వాసాలను కూకటివేళ్ళతో కూలద్రోసి సమాజాభ్యుదయానికి తోడ్పడిందని అన్నారు సోవియట్ రష్యాలో ఒకప్పుడు యిలాంటి ఉద్యమమే ఉండేది అదే నిహిలిస్టు ఉద్యమం ఈ విధంగా చూస్తే ఆంధ్రదేశంలో చౌదరి గారు నిహిలిస్టు వారి ఉద్యమములో స్వార్థపరులు పౌరాణిక గ్రంథాలలో సృష్టించిన స్వర్గ-నరకాలు మతం భగవంతుడు హాస్యాస్పదమైపోయాయి

శ్రీ శె-యస్- పాణిగారు చౌదరి గారుసాత్త్వికవాది సత్యాన్వేషి వారిని బ్రాహ్మణద్వేషియని అగ్రవర్ణంవారు చిత్రించారు కాని అది సరియైన అభిప్రాయం కాజాలదు అని అన్నారు

శ్రీ వి- రావు మాట్లాడుతూ రామస్వామిగారి ఉద్యమప్రభావము చేత బ్రాహ్మణేతరులలోవిద్యాధికుల సంఖ్య పెరిగి ఆత్మగౌరవం ఎక్కువ అయింది అన్నారు

శ్రీ య- లక్ష్మయ్యగారు పూర్వ సంప్రదాయమైన దైవస్తుతితో కవితారంభం గావించక 'మల మల మాడు పొట్ట, తెగమానినట్ట, కలంక పెట్టగా అను కృత్యారంభాన్ని ప్రశంసించారు-

శ్రీ వి- రావుగారు ఇలా తెలిపారు రామస్వామి గారు సమాజాభ్యుదయాన్ని కాంక్షించి యుగయుగాల నుండి ఈజగంలో కరుడు గట్టిన ఆంధ్ర విశ్వాసాంపై తిరుగుబాటు చేశారు జాతీయోద్యమానికి అనుకూలముగా వీరగంధము, 'ఎలుపు మొదలగు జాతీయగీతాలురచించారు ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం కొరకు తీవ్రకృషి సల్పారు ఆంధ్ర జాతి యొక్క అభ్యుదయ కవులలో చౌదరిగారు అగ్రగామి

శ్రీ అ రామారావుగారు "ఆంధ్ర సాహిత్యానికి కవిరాజు చేసిన సేవ అపారమయిందని వారిసాహితీసేవను గుర్తింపని ఆంధ్రవాఙ్మయ చరిత్రలు సమగ్రం కాజాలవని అన్నారు

ఇంకా శ్రీ యస్ డి రామయ్య గారు మాట్లాడారు

తదనంతరం శ్రీ త్రిపురనేనిసుబ్బారావుగారు ప్రసంగిస్తూ మహనీయుల జీవితాలు మహోన్నతమయిన లక్ష్యాలను గుర్తుచేస్తాయి మహాపురుషులవారి జీవితాలు చాలించి కాలగర్భంలోకలిసిపోయేటప్పుడు ఈ కాలమను ఇసుక తెన్నెలపై వారియొక్క అడుగుజాడలు వదలివేసి పోతారు ఆ అడుగుజాడలను అనుసరించడమే భావితరాల వారి కర్తవ్యం అన్నారు వారు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారిచే కవిరాజుపైరచింపబడిన రత్నమాలలోనికొన్నిపద్యాలుచదివినినినిపించారు

శ్రీ ఎ- సుబ్రహ్మణ్యం గారు కవిరాజు రచించిన సూతాశ్రమగేయాలలోని రెండుగేయాలను భావ్యంగా గానంచేసి సభికులకు ఆహ్లాదమును కలిగించారు

నాటిరేయి సూతపురాణ కాలక్షేపము జరిగింది

మహిళా సంక్షేమ సాంఘికసేవా మండలి

అఖిల భారత సభల సమాప్తి

లక్నో, ఫిబ్ర 3

అఖిల భారత మహిళా సంక్షేమ సాంఘిక సేవామండలి రెండు రోజుల సమావేశాలు మొన్నటితో ముగిసినాయి కేంద్ర హోం వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి వయొలెట్ అల్వా ఈ సభలకు అధ్యక్షత వహించినది- ఇందు బాదావు వందమంది చెలిగేట్లు పాల్గొన్నారు నిరుద్యోగులుగా ఉన్న వేలాది మహిళలకు కుటీర పరిశ్రమలు తదితర వృత్తులందు ఉద్యోగాల కల్పించుట పారిశ్రామిక సహకార సంస్థల ఏర్పాటు మహిళలకై వివిధ పథకాలు ముఖ్యంగాగ్రామాలలో ఉద్యోగ అవకాశాల పరిశీలన వ్యవసాయ కూలీలు [స్త్రీలకు] కనీస వేతనాల నిర్ణయం మున్నగు అంశాలు ఇందు పరిశీలింపబడినవి

రిపబ్లికన్ పార్టీ నాయకుని మృతి

బొంబాయి, ఫిబ్రవరి 3

భారత రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ ముకుందరావు అంబేద్కర్ గత రాత్రి యిక్కడ తన 41 వ ఏట చనిపోయారు,

కంరాయపాలెం గ్రామంలో గ్రంథాలయ స్థాపన

భవన నిర్మాణానికి కమిటీఎన్నిక

వరంగల్ ఫిబ్ర 3

మానుకోట తాలూకాకు చెందిన కొత్తూరు మండలం వరంగల్ జిల్లాలోని 84 మండలాలలోకంటె చాలా వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధచూపాలని ఈ మండలానికి చెందిన కంరాయపాలెం ప్రజలు కోరుతున్నారు

కంరాయపాలెం గ్రామప్రముఖులు అచటికి విచ్చేసిన డా॥ టి వై నర్సింహాచార్యులు లాక సందర్శంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి శ్రీ ఎదులాపురం వీరభద్రాచారిగారు అధ్యక్షత వహించారు

దాదాపు 16 సంవత్సరాల క్రితం ఈ గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి మహాత్మాగాంధీజీ ఆశీర్వాదాలతో రవీంద్రవాఙ్మయ స్మారక చిహ్నముగా "ఠాకూర్ పాఠశాలను ఏర్పరచుకొన్నారు కొన్ని సంవత్సరాలు అది పనిచేయగా అప్పటి నిజాం ప్రభుత్వం ఈ పాఠశాలను తమ హస్తగతం చేసుకున్నది అనాటినుండి ఇక్కడ యువకులు, పెద్దలు ఠాకూర్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కలలు కంటూవచ్చారు కాని అది గ్రామంలో వుండే పార్టీల కక్షలవల్ల సఫలం కాలేదు అదికాస్త డా॥ టి వై నర్సింహాచారిగారి సమక్షంలో పూర్తి కావాలని శ్రీ ఎదులాపురం వీరభద్రాచారి కోరారు

ప్రజల్లోగల ఈ ఉత్సాహం సఫలీకృతమౌతుందని దీని స్థాపనకు ప్రజలే పూనుకోవాలని పార్టీ వివక్షతలను అధికార, అనధికార తత్వాలను ప్రదర్శించరాదని శ్రీ టి వై నర్సింహాచారిగారు కోరారు

పల్లె ప్రాంతాలకు గ్రంథాలయాల అవసరం ఎంతైనా వుందని, పత్రికా పఠన మానవునికి వైజ్ఞానికశక్తిని కలిగిస్తుందని అంతేగాక అన్ని ప్రాంతాల విషయాలను, వార్తలను తెల్సుకోవచ్చునని ఇది ప్రతివారికి ఎంతో ఉపయోగకారిగా వుంటుందని కోరారు

ఈ సమావేశంలో ఠాకూర్ గ్రంథాలయం పేరుతో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయుటకు నిశ్చయించారు-

శ్రీ శే॥ శైవఎదులాపురంరామకృష్ణాచారిగారి జ్ఞాపకార్థం వీరభద్రాచారి రామబ్రహ్మచారి, లింగబ్రహ్మచారి గారలు గ్రామమధ్యగల తమ భూమిని గ్రంథాలయ భవననిర్మాణానికి దానం చేశారు

ఇదే గ్రామంలో 6 సంవత్సరాల క్రితం స్థాపించబడ్డ గ్రేయిన్ బ్యాంకు కమిటీవారు గ్రంథాలయం కొరకు 5 వుట్ల వొడ్లను ఇస్తామని వాగ్దానం చేశారు

ఆ తర్వాత గ్రంథాలయ నిర్మాణ, నిర్వాహక కమిటీకి ఈ క్రింది విధంగా ఎన్నికలు జరిగినవి

అధ్యక్షులు: శ్రీ ఎదులాపురం వీరభద్రాచారి ఉపాధ్యక్షులు: బుద్ధారామయ్య కార్యదర్శి యస్ సత్యనారాయణ సహాయ కార్యదర్శి: మురళీధరరావు, కోశాధికారి: యస్ సుదర్శన్ కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వై వేదాచారి, ఆర్ నర్సింహారావు, వై చిన్నలింగబ్రహ్మచారి, యస్ వీరస్వామి, మల్లారెడ్డి

ఈ నెల 18వ తేదీన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయుటకు శ్రీ అన్నారెడ్డి మన్ మోహన్ రెడ్డి - అట్టి సమావేశానికి అధ్యక్షత వహించుటకు ఈ ప్రాంత లోకసభ అభ్యర్థి శ్రీ ఇ మధుసూదనరావు సమావేశాన్ని ప్రారంభించుటకు శ్రీ టి హయగ్రీవాచారి ఎం ఎల్ ఎ మరియు తదితర ప్రముఖులను ఆహ్వానించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు శ్రీ రావుల రామచంద్రారెడ్డి 100 రూపాయలు విరాళం ప్రకటించారు

కార్యదర్శి ధన్యవాదాలతో సమావేశం సమాప్తమైంది

హెన్రీ పోలాక్ మృతి

మహాత్ముని చిరకాల మిత్రుడు

ఫోక్‌స్టోన్, ఫిబ్ర 3

మహాత్మాగాంధీకి చిరకాల మిత్రుడయిన హెన్రీ ఎస్- ఎల్ పోలాక్ మొన్న తమ 78వపట మరణించారు పోలాక్ మహాత్మాగాంధీతో దక్షిణాఫ్రికాలో పనిచేశారు ఫిబ్రవరి 7వ తేదీన వీరికి ఖననక్రియలు జరుగుతవి

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్

కలకత్తా, ఫిబ్రవరి 3

కాంట్రాక్టు పద్ధతిపై తన పనిని కొనసాగించుటకు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ కౌన్సిల్ నిర్ణయించినది దీని సమావేశానికి అధ్యక్షులు సి డి దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు ప్రస్తుతం దీని ఉద్యోగుల సంఖ్య బాదావు రెండు వేలు ప్రభుత్వం ఈ సంస్థకు ఇచ్చే పనిని బట్టి ఉద్యోగులు తరిగి నియమిస్తూ ఉండాలని నిర్ణయానికి రావడమైనది

నిజామాబాదు జిల్లా ఆర్యవైశ్య మహాసభ

బాస్వాడలో వైశ్య విద్యార్థి వసతి గృహానికి శంకు స్థాపన

నిజామాబాద్, ఫిబ్ర 2

నిజామాబాదు జిల్లా ఆర్య వైశ్య మహాసభ 31 జనవరి 1959 శనివారం బాస్వాడలో నికింద్రాబాదు వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ జూలూరు పి రేళలింగం గుప్తగారి అధ్యక్షతన జరిగినది నికిందాబాదు వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ మొలుగురాజయ్య శ్రేష్ఠిగారు బాసవి పతాకోత్సవము జరిపినారు నిజామాబాదు [జిల్లా] వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ పాల్కి బాల్ రాజయ్య గుప్తగారు జాతీయపతాకోత్సవము గావించడముతో కార్యక్రమము ప్రారంభమైనది

వైశ్య విద్యార్థి వసతి గృహానికి హైకోర్టు న్యాయమూర్తులు ఎ రంగనాథంశెట్టి శంకుస్థాపన చేశారు

సుప్రసిద్ధ వర్తకులు, సంఘాభిమానులు శ్రీ నార్ల హన్మాండ్లుగారు ఆహ్వానసంఘ అధ్యక్షులు స్వాగతోపన్యాస మొసంగినారు తదుపరి నికింబాదు వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ బెల్లె కుమారస్వామి శ్రేష్ఠిగారు ప్రారంభోపన్యాసము గావించినారు శ్రీ నార్ల లింగయ్యగుప్త బి ఎ ఎల్ ఎల్ బి ఆహ్వానసంఘ కార్యదర్శిగారు నివేదికను సమర్పించినారు- జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ ముక్క అయోధ్యరాం గుప్తగారు ఉపన్యసించినారు మరియు శ్రీయుతులు యన్ ఆర్ గుప్త శ్రీ వేలూరు దూర్యానులు శ్రీ కె బాలస్వామిగుప్త అడ్వకేటు శ్రీ యం వి పాపన్నగుప్త (మదనవల్లి) శ్రీ బాగ్ నాథ్, తమ్మెవార్ శ్రీ రాంనాథ్ తమ్మెవార్ శ్రీ కె సి గుప్త, శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరం గుప్త వకీలు శ్రీ ముక్క హన్మంతరావు బి యస్ సి శ్రీ ధర్మరాజు గుప్త శ్రీ బాసా వీరయ్యగుప్త వకీలు కర్నూలు జిల్లా వాస్తవ్యులు శ్రీ గురువయ్య బి ఎ మొదలగు ప్రముఖుల ఉపన్యాసములు జరిగినవి శ్రీ నీలా అంగయ్య కవిగారు తమరచనలను వినిపించి సన్మానము పొందినారు

మహిళాసభ శ్రీమతి కె సరస్వతి గారి అధ్యక్షతన జరిగినది- శ్రీమతి యెల్లాప్రగడ సీతాకుమారి ఎం ఎల్ ఎ గారు సంఘసేవతో పాటు దేశాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతముగా కొనసాగుటకు స్త్రీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తోడ్పడవలెనని విజ్ఞప్తి చేసినారు శ్రీమతి వెంకటమ్మ, శ్రీమతి యన్ శ్రీష్టాబాయి బి యస్ సి యం బి బి యస్ మొదలగువారి ఉపన్యాసములుజరిగినవి స్త్రీలు చాలా మంది సమావేశములో పాల్గొనినారు సభ విజయవంతముగా జరిగినది

రాత్రి 9-0 గంటలకు భరతనాట్య ప్రదర్శనము జరిగినది

స్థానిక ప్రముఖ కాంగ్రెసు నాయకులు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీ నార్ల రాజయ్య గుప్త, మరియు శ్రీ నార్ల లింగయ్యగుప్త గారి నాయకత్వమున వచ్చిన అతిథులకు వసతి మరియు భోజనమునకు చక్కని ఏర్పాట్లు చేసినారు,

వసతిగృహ భవన నిర్మాణమునకు కార్యదర్శి గారు విజ్ఞప్తిచేయగా సుమారు 5,000 రూపాయలు విరాళములు వాగ్దానము అయినవి కార్యదర్శిగారి అభివందనములతో సభ ముగిసినది

ఆంధ్రప్రదేశ్ రజక సంఘం

తెనాలి, ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్ రజక సంఘ కార్యవర్గ సమావేశము ఫిబ్రవరి 15 వ తేది ఆదివారం విజయవాడ ఏలూరురోడ్డులోగల సంఘ కార్యాలయములో [జవాహర్ టాకీస్ సమీపములో] ఉదయము 8 గం॥ నుండి జరుగును

వివిధరాజకీయపక్షములు

(2 వ పేజీ తరువాయి)

దనియు ముఖ్యమంత్రి తగు సుహృద్భావముతో యీసమస్య పరిష్కారం చేస్తారని ఆశించారు అఖిల భారతస్థాయినికూడ యీ సంఘముల ఒక సమైక్య సంఘాన్ని సృష్టింపగలుగుననాశ యున్నదని శ్రీ వెంకటేశ్వరులు మాట్లాడుచూ ఎవరికీ లాభము చేకూర్చని పరస్థితుల్లో ప్రజలపై పన్నులు వేయుట అసమంజసమని ఉపన్యాసము తుదిలో తెలిపిరి

ఆంధ్రప్రదేశ్ రైతుమహాసభ కార్యదర్శి శ్రీ వై-వి- రావు తమఉపన్యాసములో కరంపాకెట్టు కడప-కర్నూలు కెనాల్ శ్రీ కుళంలోని నారాయణపురం పాకెట్టు యిత్యాదులలో లక్షలాది ధనం దుర్వినియోగం జరిగిందనీ ప్రభుత్వం అప్రమత్తతతో సరైన పాటుపు చేయయుండిన రాష్ట్ర ఉద్యోగుల వేతనాలకు కావలసిన ధనము చేకూరియుండెడిదని సూచన చేసిరి రైతుసంఘం తరపున యన్-జి-ఓలు ఉపాధ్యాయులకు సంపూర్ణ సహకారమునుమోసియిచ్చారు మేడ్చల్ జేఎన్ ట్రయినింగ్ ఉపాధ్యాయ విద్యార్థి యం-ఏ-ఫాజిల్ పేకమిటీ ద్వారా జరిగిన అధ్యయాన్ని ఉదురూ కవిగారు ద్వారా వినిపించారు

సైనంమాలతరపున అఖరున సమష్టి తీర్మానమును ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సంఘం కార్యదర్శి శ్రీ కన్నారావు చదివిరి సెక్రటేరియట్ సంఘం కనీసపు డిమాండ్‌లను కూడ చదివిరి ఆంధ్రప్రదేశ్ యన్-జి-ఓ- సంఘము తరపున సంయుక్త కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం కనీసపు డిమాండులను ప్రవేశపెట్టిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘం తరపున జనరల్ సెక్రటరీ శ్రీ కె- రామచంద్రారెడ్డి కనీసపు కోర్కెలను చదివిరి హైదరాబాద్ యన్-జి-ఓల సంఘం కనీసపు డిమాండ్‌లను సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్- లక్ష్మణరావు, రాష్ట్రానాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డిమాండ్లను ఉపాధ్యక్షులు శ్రీ సుభ చదివిరి

ఎటి యన్-జి-ఓల సంఘపు అధ్యక్షులు శ్రీ డి-గోపాలయ్య కృతజ్ఞతా వందన సమర్పణము జాతీయ గీతములతో డి-డే కార్యక్రమము ముగిసెను

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(1950 ఫసలీ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ చట్టము XIX క్రింద ఇండియాలో స్థాపింపబడి 1956 సం॥ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చట్టముప్రకారము చేసి మార్చబడి, పరిమిత ఋణముతో పెట్టుబడి ధనము రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్చబడినది)

అనుమతి పొందిన పెట్టుబడి రూ 1 00 00 000
జారీచేసి చెల్లించిన పెట్టుబడి రూ 50,00,000

ప్రధాన కార్యాలయము

హైదరాబాద్-దక్కన్ (ఆంధ్ర ప్రదేశ్)
ఫోన్ నెం 5206

మెయిన్ ఆఫీస్, బొంబాయిరాష్ట్రము: న్యూ ఇండియా ఎస్యూరెన్సుబిల్డింగ్, మహాత్మాగాంధీరోడ్, ఫోర్టు బొంబాయి, ఫోన్ నెం 256686

మద్రాసు రాష్ట్రము: 41, లింగిశెట్టివీధి జార్జిటౌన్, మద్రాసు, టెలిఫోన్ నెం 2288

సికింద్రాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

మెయిన్ ఆఫీసు

రాష్ట్రపతిరోడ్, ఫోన్ నెం 6980

ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మైసూర్ రాష్ట్రములలో మరియు 46 కార్యాలయములు కలవు

తమ ప్రతినిధుల ద్వారా సంపూర్ణమైన విదేశ మారక వర్తక వ్యాపారములు ప్రపంచమందంతటను నిర్వహించును

ట్రైలింగ్, యు ఎస్ ఎ డాలర్లు మరియు రూపాయల ప్రయాణికుల చెక్కులు ఇవ్వబడును

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

కె. ఎస్. ఫిల్మ్స్

చల్తీకానామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా

అశోక్ & మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్.
(Trupix) విజయవిడుదల

త్వరపడి నేడే చూడండి!

Cecil B De Mille's

THE TEN COMMANDMENTS

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్

ఫోన్ 6555.

(Cima) నేడు 2 ఆటలు సా॥ 5-0 మరియు 9-15 గం॥

నేటిరాత్రి నేటిరాత్రి

అత్యుత్తమ ఆకర్షణీయచిత్రము

తా॥ కృష్ణకుమారి, అమర్ నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం

దర్శకత్వం

చంద్రమోహన్.

సంగీతం

ఘంటసాల

రాజేశ్వర్
సికింద్రాబాద్.

కమల్
హైదరాబాద్.

నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥

మహేశ్వరి పిక్చర్స్ విడుదల

Trupix

10 వ సంయుక్త వారము

తన బిడ్డలమధ్యదెబ్బలేగుతున్న పగల పొగలను చల్లార్చాలని ఎల్లలిమనసులు విషపూరితం కాకూడదని చిన్నఎల్లలికి మనువుచేసింది పార్వతమ్మ

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

[తెలుగు]

తా॥ సావిత్రి, నాగేశ్వరరావు రేలంగి, సూర్యకాంతం, కుటుంబరావు

ప్యాలెస్ హైదరాబాద్ (Trupix) అజంతా సికింద్రాబాద్, రామా వరంగల్

నవయుగ రిలీజ్

గ్రామాల అభివృద్ధికి ప్రజలు పూనుకోవాలి

అమ్మాపురంలో బహిరంగసభలో ప్రసంగాలు

వరంగల్, ఫిబ్రవరి 3

ప్రజలు ముందుకువచ్చి గ్రామాలను బాగుపరచుకోవాలని ప్రతిచిన్న పనికి ప్రభుత్వంపై ఆధారపడకూడదని గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదిలాంటిదని వివిధ పార్టీలవారు చూపే ఆశలకు చెప్పేమాటలకు లొంగక గ్రామపంచాయతీ కమిటీలకు మంచివారిని ఎన్నుకొని గ్రామాభివృద్ధిని ఆశించుకోవాలని డా॥ టి- వైశ్రీనివాసాచార్యులు అమ్మాపురం గ్రామకాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన బహిరంగసభలో కోరారు

అమ్మాపురం గ్రామకాంగ్రెస్ కమిటీకి గత వారంలో ఎన్నికలు జరిగినవి ఆ సందర్భంగా 27వ తేదీన ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడింది ఈ సమావేశానికి శ్రీ మాచర్ల రాజయ్య అధ్యక్షత వహించారు

సమావేశానికి ముందు వందలాది ప్రజలు ఊరేగింపు తీశారు

శ్రీ ఆచారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు

వరంగల్ జిల్లాలోని అన్ని ప్రాంతాలకంటె మీ ప్రాంతం చాలా వెనుకబడివుంది విద్య ఆరోగ్యం రోడ్డు నీటి పారుదల సౌకర్యాలు మీకులేవు- కాగా మీప్రాంతానికి ఏలాంటిబ్లాకులు కూడా కేటాయించబడలేదు ఇదిచాలా విచారకరం

మీ ప్రాంతానికి సమీపంలోగల లేబర్తి ఆనకట్టను పునర్నిర్మించాలని మీరు కోరుతున్నారు దీన్ని నిర్మించుతే దాదాపు 15 20 గ్రామాలలో 50వేల ఎకరాలభూమి అధికోత్పత్తికి పనికి వస్తుందంటున్నారు మీ నిర్ణయాన్ని మహజర్లద్వారా ప్రభుత్వానికి తెల్పుకోవలెను

అతర్వాత శాస్త్రి ప్రసంగిస్తూ కాంగ్రెసు అభ్యర్థులను పంచాయితీ ఎన్నికల్లో గెలుపించాలని కోరారు

శ్రీ కృష్ణస్వామి ప్రసంగిస్తూ దేశానికి స్వాతంత్ర్యాన్ని చేకూర్చిన కాంగ్రెసు రాజ్యాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెసు, అందులోని నాయకులు కార్యకర్తలు ప్రజావసరాలను తీర్చటానికి ఎల్లప్పుడూ సంసిద్ధులేనన్నారు

శ్రీ టి- లక్ష్మీకాంతరావుగారు ప్రసంగిస్తూ శాంతియుత వాతావరణంలో పంచాయితీ ఎన్నికలు నిర్విఘ్నంగా జరిగిపోవాలని గ్రామప్రజలు ఏలాంటి అశాంతియుత వాతావరణానికి లొంగరాదని కోరారు

శ్రీ తమ్మెర కిష్టమూర్తి ప్రసంగిస్తూ గ్రామప్రజలమంతా సహజీవనం గడపాలని ఏలాంటి విద్వేషాలకు లోను కాకూడదని సంఘీభావంతో గ్రామావసరాలను తీర్చుకుంటామని, ముక్తకంఠంతో మన అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి గ్రామానికి రోడ్డు మంచినీటిబావి, లేబర్తి ఆనకట్ట పునర్నిర్మాణం పాఠశాల భవన నిర్మాణం లాటివన్నీ పూర్తి చేసుకుంటామని ఇందుకు ప్రజలంతా కాంగ్రెసుకు అండదండలుగా వుండి కాంగ్రెసు అభ్యర్థులను గెలుపించాలని అనాడు ఈ ప్రాంతానికి ఒక విశిష్టత వుంటుందని కోరారు

ధన్యవాదాలతో సభ సమాప్తమైంది

గ్రామ వార్తలు

"ఆదిలాబాదుజిల్లా సంగీతనాటక పోటీలు

నిర్మల్ ఫిబ్రవరి 2

జిల్లా టోర్నమెంట్సు' ముగిసిన ఎదప నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ కె వి నరసింగరావు స్థానిక హైస్కూలు గ్రౌండులో విద్యార్థులు - బాధ్యతలు' అన్న విషయంపై ఉపన్యసించినారు ఆతరువాత సాయంత్రము వాలుగు గంటలకు ఆటలలో గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టినారు

వాటి రాత్రి పీనియర్ బేసిక్ స్కూలు నిర్మల్‌లో 'ఆదిలాబాదు జిల్లా ప్రథమ సంగీత నాటక పోటీలు' జరిగినవి నిర్మల్ హైస్కూల్ విద్యార్థి శ్రీ మిశ్రాచారించిన జీవితాదర్శం అనే నాటికను ప్రదర్శించినారు

ఆదిలాబాదు హైస్కూలు విద్యార్థులు పంచవర్ష ప్రణాళిక అనే నాటికను ప్రదర్శించారు జిల్లాలోని అన్ని పాఠశాలలనుండి వచ్చిన బృందాల నృత్యగాన సంగీత నోదములు ప్రదర్శింపబడినవి ఆదిలాబాదు బాలికల పాఠశాల విద్యార్థినులు 14 భాషలలో మంగళ హారతి పాడారు నిర్మల్ బాలికల పాఠశాలవారు 'లంబాడీ నృత్యం ప్రదర్శించారు

ఉత్తమనాటికగా జీవితాదర్శం కు రజతపతకం సమర్పించబడింది రెండవ నాటికగా పంచవర్షప్రణాళిక 'కు రజతపతకం వచ్చింది

జీవితాదర్శం లో గురువయ్య పాత్రధారి శ్రీ ఆర్ శంకర్ ఉత్తమ నటునిగా రజత పతకం లభించింది ఉత్తమ డ్యాన్సరుగా శ్రీ మతి బేలా (ఆదిలాబాదు)కు నిర్మల్ బొమ్మలు బహూకరించబడినవి ఉత్తమ గాయకుడుగా సత్యానందము (ఆదిలాబాదు)కు రజత పతకం లభించింది ఉత్తమ అర్గనైజరుగా శ్రీ సోమయాజులకు [నిర్మల్] రజత పతకం వచ్చింది రెండవ డ్యాన్సర్‌గా శ్రీ హనుమంతరావుకు ప్రత్యేకంగా బహుమతి వచ్చింది మధోల్ పైగ్రూలుకు మరియు ఆదిలాబాదు బాలికల పాఠశాలకు ప్రశంసా పత్రాలు లభించినవి

చిన్న మొత్తాల పొదుపుఉద్యమం

నారాయణపేట ఫిబ్రవరి 3

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సందర్భంగా నారాయణపేటలో శకటాలను అలంకరించి విజ్ఞానదాయకమైన సమాచారం అందజేస్తూ ఊరేగింపు జరిగింది తర్వాత చలనచిత్ర ప్రదర్శనం కూడా జరిగింది

బాపూజి వర్ధంతినాడు అన్నదానం

ఇల్లెందు ఫిబ్రవరి 3

స్థానిక హైస్కూల్ బంగ్లాస్కూల్ ప్రైమరిస్కూల్ బేసిక్ స్కూల్ పాఠశాలల విద్యార్థులు పూజ్యబాపూజి విగ్రహంవద్దచేరి మౌన ప్రార్థనలు సలిపారు హరిజన వాడలో కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ చేపూరి వెంకన్న క్రమదానం చేశారు

ఉదయం 11గంటలకు పట్టణ ప్రజలు ఎర్రగడిబారక్కడనే 2 నిముషాలు మౌనముగా నిలబడి అమరవీరులకు సంస్మరణలు జరిపారు

స్థానిక వర్తక ప్రముఖులచే ఇవ్వబడిన ధాన్యం వగైరాలను గాంధీజీ స్మారక నిధివారు వందించి సుమారు వెయ్యిమందికి అన్నదానం చేశారు

.....

ఉపాధ్యాయసంఘపు వార్షిక సమావేశము

హైదరాబాద్, ఫిబ్రవరి 3

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ యీక్రింది ఉత్తర్వును జారీచేసియున్నారు- హైదరాబాదు వివేకవర్ధని కళాశాలలో ఫిబ్రవరి 7, 8 తేదీలందు జరుగబోవు ప్రభుత్వోపాధ్యాయ సంఘపు వార్షిక సమావేశం సందర్భంలో కాన్ఫరెన్సుకు హాజరయ్యే ఉపాధ్యాయుల కనుమతి యిచ్చుచూ హాజరయ్యే ఉపాధ్యాయులు అన్-డ్యూటిగ పరిగణింపబడును జిల్లాలనుండి హాజరయ్యే ఉపాధ్యాయులు డెలిగేట్లు ఫిబ్రవరినుండి 10వరకు అన్‌డ్యూటిగ పరిగణింపబడుదురు

అమెరికాకు రైతు నాయకుల యాత్ర దరఖాస్తులగడువు తేదీ పొడిగింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3

అమెరికాలో సమాజ విజ్ఞాన వ్యవసాయ కేంద్రాలు సహకార సంస్థలు, అభివృద్ధి విస్తరణ గ్రామీణ పరపతి సంస్థలను పరిశీలించే నిమిత్తం ఆ దేశానికి పంపడానికి 20 మంది రయితు నాయకుల ఎన్నిక నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకునే గడువు 1959 ఫిబ్రవరి 5వ తేదీనుంచి 1959 ఫిబ్రవరి 10వ తేదీవరకూ పెంచబడింది- ఈ విధంగా ఎన్నుకోబడిన అభ్యర్థులకు అమెరికాలో నాలుగు మాసాలపాటు శిక్షణగరపబడుతుంది- ఈయేడాది జూలై ప్రారంభములో వీరుఅమెరికాకు వెళ్ళవలసివుంటుంది- ఇందుకు సంబంధించిన దరఖాస్తుఫారాలన్నింటిని ఫారిన్ ఎయిడ్ బ్రాంచ్ డిపార్టుమెంట్ ఆఫ్ అగ్రికల్చర్ రూమ్ నెం 241, కృషి భవన్ క్వీన్ విక్టోరియా రోడ్డు, న్యూఢిల్లీ అనే చిరునామాకు వ్రాసి పొందవచ్చును

ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి దోమలగూడాలో ఫిబ్రవరి 7న గర్ల్సుగైడ్ సెక్షన్ హెడ్‌క్వార్టర్స్ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు

ఎనిమిదిమంది పోలీసు ఆఫీసర్లకు పతకాలు

బందిపోటుదొంగలతోపోరాడి వారిధాటిని తగ్గించినందుకు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3

పేరుమోసిన బందిపోటు ముఠాతో పోరాడి, ఆ ముఠా నాయకుడు కల్యాణ్ సింగ్‌తోసహా అరుగురిని హతమార్చి, అసాధారణమైన ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు రాష్ట్రపతి, రాజస్థాన్ పోలీసు బలానికి చెందిన 8మంది ఆఫీసర్లకు పతకాలు ప్రసాదించారు

బహుమతి గ్రహీతలలో రాష్ట్రపతి పోలీసు మెడల్ సర్వీసుల పతకాలు పొందిన ఆఫీసర్లు నలుగురు, పోలీసు పతకాలు పొందిన ఆఫీసర్లు నలుగురు ఉన్నారు

రాజస్థాన్‌లోని పిపార్ వద్ద మార్చి 11 న పైన పేర్కొన్న ఆఫీసర్లతో సహా ఒక పోలీసు బృందం సమావేశమయి బందిపోటు ముఠాను పట్టుకోడానికి వ్యూహం పన్నింది 7దళాలుగావారు చీలిపోయి, బందిపోట్లుపారిపోవడానికి దారిలేకుండా వారా ప్రాంతాన్ని చుట్టుముట్టారు పోలీసులు ఒక్కుమ్మడిగా తుపాకులు కాల్చడంతో బందిపోటు దొంగలు తమస్థావరాలనువిడిచి బైటికి రావలసి వచ్చింది కాని వారు పోలీసు వలయాన్ని మొదట్లోఛేదించలేకపోయారు పోలీసులు వెన్నంటి తరుమగా, బందిపోట్లు ఒక చిన్న కొండపై తలదాచుకొని అక్కణ్ణుంచి కాల్పులు సాగించారు

అతర్వాత పోలీసులు తేలిక రకం మరతుపాకులను, ప్రెస్తుపాకులను చేతిబాంబులను ప్రయోగించారు బందిపోట్లు అప్పుడు కాలికి బుద్ధి చెప్పారు వారిలో అరుగురు నిహతులైనారు

పోలీసులు 7 రైఫళ్ళను- (303)- 8 రివాల్వర్లను ఒక స్టెన్ తుపాకిని చాలా మందు గుండు సామగ్రిని కైవసం చేసుకున్నారు

ఇల్లెందు హాస్టల్ ఉక్కు మంచం ఉదంతం

ప్రభుత్వోద్యోగుల అనీతి

ఇల్లెందు ఫిబ్రవరి 3

స్థానిక ఇల్లెందు మైనింగ్ హాస్టల్‌లోని విద్యార్థులకు తెప్పించబడిన 26 స్టీల్ మంచాలలో నుండి ఒక మంచం కొందరు ప్రభుత్వ ఉద్యోగుల కలయికతోతప్పించబడినట్లుతెలుస్తున్నది-

ఈ స్టీల్ మంచం అచూకి తీయటకుగాను స్పెషల్ సోషియల్ సర్వీస్ ఆఫీసర్ శ్రీ కె- వి- కృష్ణారావు స్థానిక పోలీసు సేషనుకు రిపోర్టు చేశారు- సబిన్‌స్పెక్టర్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఇనాయతుల్లాఖాన్ శ్రీ హీరాలాల్‌పురీ బాధ్యతలతో తీవ్రమైన చర్యలు గైకొనివారు శ్రీ ఇనాయతుల్లాఖాన్ స్టీల్ మంచమును హైదరాబాద్‌లోని ఒక ప్రభుత్వ ఉద్యోగి గృహములో స్వాధీనపరుచుకొనినట్లుకూడా తెలుస్తున్నది ఇంకా విచారణ జరుపుచున్నారు

ఉన్నత అధికారులకు కూడా యీ విషయమునుగూర్చి తెలియ పరచబడినట్లు తెలుస్తున్నది

భిలాయ్, రూర్కేలా ఉక్కుకర్మాగారాల విశేషాలు

శాఖ	రూర్కేలా	భిలాయ్
రాతిబొగ్గు బట్టీలు	ఒక్కొక్కదాంట్లో 70 బట్టీలున్న 8 బ్యాటరీలు	ఒక్కొక్క దాంట్లో 65 బట్టీలున్న 8 బ్యాటరీలు
గాలి బట్టీలు	వెయ్యేసి టన్నుల శక్తిగలవి మూడు	1195 టన్నుల శక్తిగలవి మూడు
ఉక్కు కరిగింపుశాఖ	పదకొండువందలటన్నుల మిక్సర్ యంత్రాలు 40 టన్నుల మూడు ఎల్-డి- కన్వర్టర్లు- 80 టన్నుల బహిర్గత కొలుములు వాలుగు	ఒక మిక్సర్ యంత్రం 250 టన్నులబహిర్గత కొలుములు అరు-
రోలింగు మిల్లులు	కడ్డీలూ, పలకలూ తయారుచేసేమిల్లు- ఒక భారీప్లేటు మిల్లు- ఒక కంటిన్యువస్ స్ట్రిప్‌మిల్లు- రెండు స్టాండు సెట్టులతో కోల్డు రోలింగ్ మిల్లు	కడ్డీలు తయారు చేసే మిల్లు 45 1/2 ఒక పట్టాల మిల్లు- ఒక మర్చెంటు మిల్లు- ఒక బిల్లెట్ మిల్లు
విద్యుత్కేంద్రం	70 000 కిలోవాట్లు	24 000 కిలోవాట్లు-

సూచన 1 భిలైలో ఒక సింటరింగు యంత్రాగారం వుంటుంది ముడియినుమును సింటరింగు చేయడంవల్ల గాలిబట్టీల ఉత్పత్తి పెరుగుతుందని సోవియట్ రష్యాకు వెళ్ళిన భారత ప్రతినిధివర్గం గమనించారు రూర్కేలాలో కూడా సింటరింగు యంత్రాగారాన్ని నెలకొల్పాలని ఆ తరువాత నిర్ణయమయితే దానిని నెలకొల్పడానికి రూర్కేలా కర్మాగారం ప్లానులో ఏర్పాటు చేశారు

2 సోవియటు రష్యాలో భారీ ఒత్తిడిశక్తితో గాలి బట్టీల ఉత్పత్తిని పెంపొందిస్తున్నారు భిలైలోకూడా అదే పద్ధతిని అవలంబిస్తారు

3 రూర్కేలాఉక్కు కర్మాగారంలో ఉప ఉత్పత్తులను వాడుకచేసే ఒక ఎరువుల కర్మాగారంకూడా వుంటుంది

జ్యోతిర్వేద సంసత్ సప్తమ సమావేశం

హైదరాబాద్ ఫిబ్ర 3

శ్రీ జ్యోతిర్వేద సంసత్ సప్తమ సమావేశము మొన్న సాయంత్రం శ్రీ మున్నాలాల్ సంస్కృత కళాశాల భవనమున సంసదుపాధ్యక్షులు శ్రీ అనుముల రామనాథశాస్త్రి అధ్యక్షతన జరిగినది శ్రీ సంతానగోపాలాచార్యులు తమఉపన్యాసములో జ్యోతిశ్శాస్త్ర ప్రాశస్త్యమునుగూర్చి వేదము, రామాయణము, మొదలగు గ్రంథముల నాధారముగాగైకొని ప్రతి విషయమును వేదమంత్రములతో ఋజువుచేయుచు జాతక, ముహూర్త ప్రశ్న శకున శాస్త్రములను అనుభవమునకు సరిపోయినట్లుసప్రమాణముగ రుజువుచేసి జ్యోతిశ్శాస్త్రము ప్రత్యక్ష ప్రమాణములపై నాధారపడి యున్నదని వక్కాణించిరి

ఈ సమావేశమునందు యీ సంసత్తుకు సంబంధించిన నియమ నిబంధనావలిని సిద్ధముచేసి రాబోవు సమావేశమున సమర్పించుటకు కమిటి ఉపసంఘం నియమించబడింది

అధ్యక్షులు శ్రీ చివుకులఅప్పయ్యశాస్త్రి, కార్యదర్శి శ్రీ వేలూరి సుబ్రహ్మణ్య సిద్ధాన్తి సభ్యులు శ్రీ చిల్లా సుబ్బరాయ సిద్ధాన్తి శ్రీ బి మాధవశర్మ, శ్రీ అనుముల రామనాథశాస్త్రి శ్రీ పరాయితం కృష్ణమూర్తిశాస్త్రి

మీ గృహములో చిత్రముల చూచుటకు

హోమ్‌సినీ ప్రొజెక్టర్

35 ఎమ్ ఎమ్ ఫిలిమ్స్‌తో 4'×8' సైజు తెరపై సినిమా నటులు మరియు చిత్రములను మీరు మీ మిత్రులు బంధువులు చూచి ఆనందించవచ్చును

ఈ ఫిలిమ్స్ టార్చ్ లేక ఎనిడిసి బ్యాటరీలపై పనిచేయును

చిన్నసైజు రు 16/- పెద్దసైజు రు 20/- మరియు 10 అడుగుల ఫిలిమ్ ఉచితము

ఎక్కువ ఫిలిమ్స్ కావలసినచో గజము 0-50 నపైకు దొరుకును వి పి ఛార్జీలు రు 4/- స్పెషల్ క్లాత్ స్క్రీన్ రు 8/25 ఆర్డర్లు వి పి ద్వారా సంపబడును

Atomic Corporation G P P B No 4088 BOMBAY-7

నేషనల్ డిఫెన్స్ అకాడమి ప్రవేశమునకు సంయుక్త ఆర్మి, నావి మరియు ఏర్‌ఫోర్స్ పరీక్ష

23 వ కోర్సు - జనవరి 1960

అలహాబాద్ బెంగుళూరు బొంబాయి, కలకత్తా ఢిల్లీ, హైదరాబాద్ లుధియానా మద్రాసు, నాగపూర్, పాట్నా, షిల్లాంగ్ మరియు శ్రీనగరులలో 1959 జూన్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చే ప్రవేశ పరీక్ష జరుపబడును

వయస్సు పరిమితులు

అభ్యర్థులు 1942 జులై 2 తేదీకి ముందు 1945 జనవరి 1 తేదీ తరువాత జన్మించి యుండకూడదు

కనీసపు విద్యాయోగ్యతలు

మెట్రిక్యులేషను లేక సమానమైనపరీక్ష లేక పై పరీక్షకు హాజరయినట్టియు లేక హాజరుకానున్నట్టి అభ్యర్థులనుండి కూడా దరఖాస్తులు శాశ్వతాధికముగా అంగీకరించబడును

కేంబ్రిడ్జిస్కూల్ సర్టిఫికెట్ పరీక్షకు ప్రత్యేకముగా తయారయినట్టి పబ్లిక్‌స్కూల్స్ లేక స్కూళ్ళ అభ్యర్థులు, 1959 డిశంబరులో కేంబ్రిడ్జి స్కూల్ సర్టిఫికేట్ పరీక్షకు హాజరుకానున్నట్టి అభ్యర్థులు కూడా దరఖాస్తులు పంపవచ్చును

ఎన్నిక - వ్రాతపరీక్షలో యోగ్యతపొందిన అభ్యర్థులు ఇంటర్వ్యూ మరియు ఫిజికల్ ఎండ్యూరన్స్ పరీక్షలకొఱకు సర్వీసు సెలక్షను బోర్డు ముందు హాజరుకావలెను

దరఖాస్తుఫారములు పూర్తి వివరములను సమీపమునగల రిక్రూటింగ్ ఆఫీసు మిలిటరీ సబ్‌ఏరియా హెడ్‌క్వార్టర్స్ లేక సేషనల్ క్యాడెట్ కార్ప్స్ యూనిట్ వారినుండి ఉచితముగా పొందవచ్చును

దరఖాస్తుఫారము మరియు ఇతర వివరములు సెక్రెటరీ యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ధాల్‌పూర్ హౌస్ న్యూఢిల్లీ వారినుండి కూడా రు 1/- మణియార్డరుద్వారా పంపేయెడల (తరువాత రుసుము క్రింద సర్దుకోబడును) పొందవచ్చును పోస్టల్ ఆర్డర్లు చెక్కులు, కరెన్సీ నోట్లు అంగీకరింపబడవు

అభ్యర్థులు, మణియార్డరు కూపనులపై నేషనల్ డిఫెన్సు అకాడమి పరీక్ష 1959 జూన్ అని వ్రాసి మరియు వారి పేరు పూర్తి పోస్టల్ అడ్రసు పెద్ద అక్షరములలో వ్రాసి పంపవలెను

ఈ పరీక్ష ప్రవేశమునకు వివాహము కాని పురుషఅభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి

ఇండియాలో నివసించువారు 1959 ఫిబ్రవరి 24 తేదీ మరియు బయట ప్రదేశములోగల వారికి 1959 మార్చి 7 తేదీ దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేదీలు

DA 58/409

కోల్

స్లాక్‌కోల్ కొనువారికి సదవకాశము

ఈ సంవత్సరములో మీకు అవసరమైనంత స్లాక్‌కోల్‌ను సప్లయి చేయగలిగియున్నాము మరియు బాగనులుకూడా సులభముగా దొరుకు అవకాశముగలదు నిరాశచెందక మీకు కావలసిన స్టాకును వెంటనే నిల్వచేసుకోండి

మెహర్ మంజిల్, రెడ్‌హిల్స్ హైదరాబాద్-ద

సెక్రెటరీలు అండ్ ట్రెజరర్లు, ది ఎంగ్రేడిశాలరీస్ కంపెనీ లిమిటెడ్

కోల్

జంటనగరములలో నేడే మ్యాటినీతో బ్రహ్మాండమైన విడుదల

అద్భుతఘట్టములు, అత్యుత్తమ వినోదము ఇంపైన సంగీతముతో ముక్కోటిఆంధ్రుల నాకర్షించుచున్న మహోజ్వల సాంఘిక చిత్రం

నేడే చూచి ఆనందించండి

విజయా ప్రొడక్షన్సు



అప్పుచేసి పప్పుకూడు

[తెలుగు]

దర్శకత్వం ప్రసాద్.

సంగీతం ఎస్. రాజేశ్వరరావు

- తారాగణం -

* ఎన్. టి. రామారావు, * జమున, * జగ్గయ్య, * సావిత్రి, * ఎస్. వి. రంగారావు, * సి. ఎస్. ఆర్, * శివరావు, * రేలంగి, * గిరిజ.

ఇ. వి. సరోజ గేవాకలర్ నృత్యములు.

సాగర్ హైద్రాబాద్ ఫిబ్రవరి 4 నుండి 8 వరకు ఆటలు 2-15 6-0 & 9-30 గం॥

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఫిబ్రవరి 4 నుండి 8 వరకు ఆటలు 2-30, 6-15 & 9-45 గం॥

మార్కండేయ వరంగల్

(విజయ విడుదల)

(Trupix)

Edited and Published by N Narotham Reddy M A for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P